# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాసపత్రిక

మార్చి 2023
రు. 20/-










వ్యవస్థాపక సంపాదకురాలు

తీగవరపు శాంతి


# చైతన్యం

సంకల్ప బలం


సామాజిక విలువల మాస పత్రిక

మార్చి 2023

సంపుటి -12 సంచిక - 6


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| పూరీ జగన్నాధస్వామి వైభవం | 6 |
| శ్రీ విశ్వనాధాశ్రమం | 9 |
| కూ ఛుక్ ఛుక్ | 10 |
| శోభాకృతుకు ఆహ్వానం | 13 |
| వసంతమా స్వాగతం | 15 |
| శ్రీకృష్ణుడు-యుధిష్టిరుడు | 16 |
| పించను | 17 |
| శ్రీ సీతారాముల కల్యాణం ....... | 19 |
| చార్ ధామ్ యాత్ర | 24 |
| హితోక్తులు | 25 |
| శ్రీమతి ముదిగంటి సుజాతారెడ్డి | 26 |
| ఓ వసంతమా | 30 |
| భౌతిక శాస్త్రంలో మాటలు | 31 |
| పిల్లల్లో పెడధోరణులు | 33 |
| వసంతమా నీవెళ్ళకే | 34 |
| ఉగాదీ నీకోసమే చూస్తున్నాం | 35 |
| సంస్కృతాంగ్లాల మధ్య నలుగుతున్న.. | 36 |
| పాట | 41 |
| అనంతగిరి కొండలు | 43 |
| గళ్ళనుడి కట్టు | 46 |
| నాటు నాటు | 48 |
| దయామయుడు | 50 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

## శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు

పాఠక దేవుళ్ళకు శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. ప్రజలందరూ ఎంతో ఆనందగా ప్రతీ క్షణం గడపాలని, ఈ సంవత్సరంలో ఎన్నెన్నో విజయాలను సాధించాలని చైతన్యం సంకల్పబలం కోరుకుంటోంది. శోభకృత్ నామ సంవత్సర ఉగాది మార్చ 22 వ తేదీ బుధవారం వచ్చింది. తెలుగు వారంతా ఎంతో గొప్పగా, ప్రత్యేకంగా జరుపుకునే పండుగ ఇది.

## ఉగాది విశిష్టత

" ఋతూనాం కుసుమాకరాం "

అని శ్రీకృష్ణ పరమాత్ముడు భగవద్గీతలో స్వయంగా చెప్పాడు అంటే తానే వసంత ఋతువును అని అర్ధం. వసంత ఋతువులలో తొలి మాసం చైత్ర మాసం. సంవత్సరానికి తొలి మాసం కూడా చైత్రమే . అయితే చైత్రమాసం అనగానే ఉగాది, శ్రీరామ నవమి గుర్తుకొస్తాయి కానీ దశావతారాల్లో మొదటి అవతారం అయిన మత్స్యావతారం, యజ్ఞ వరాహమూర్తి జయంతి, సౌభాగ్యగౌరీ లాంటి విశిష్టమైన రోజులెన్నో ఈ నెలలో ఉన్నాయి. అందుకే చైత్రం సంవత్సరానికి మొదటి నెలగా మాత్రమే కాక, ఎన్నో ఆధ్యాత్మిక, పౌరాణిక విశిష్టతలు కలిగిన మాసంగా కూడా చెబుతారు. ఈ నెలలో చంద్రుడు పౌర్ణమి నాడు చిత్త నక్షత్రంతో కూడి ఉంటాడు. అందుకే చైత్ర మాసంగా వాడుకలోకి వచ్చింది.

## వసంతాగమనం

ప్రకృతి చిగురించే ఈ వసంత కాలాన్ని చెట్లూ, చేమలే కాదు, పశుపక్ష్యాదులు కూడా స్వాగతిస్తాయి. సంవత్సరానికి యుగం అనే పేరు కూడా ఉంది. అందుకే యుగాది అంటారు... కాలక్రమేణా ఉగాది అయింది. చాంద్రమానాన్ని అనుసరించే వారే కాక, సౌరమానాన్ని అనుసరించే కొంతమంది కూడా ఈ రోజు నుంచీ సంవత్సరాదిని జరుపుకుంటారు. ఉగాది రోజు నూనె రాసుకుని అభ్యంగన స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించాలి. సృష్టి మొదలు అయిన రోజు ఉగాది అని చెబుతారు. అందుకే సృష్టికి మూలకారకుడు అయిన బ్రహ్మని పూజించి తమ జీవితంలో అన్ని రుచులూ ఉండాలని కోరుతూ షడ్రుచులతో కూడిన పచ్చడిని సేవిస్తారు. ఈ రోజ పంచాంగ శ్రవణం, తెలుగు వారికే ప్రత్యేకమైన అవధానం, కవి సమ్మేళనం పండుగకు మరింత శోభ తీసుకొస్తాయి.

అంతే కాదు ఉగాది రోజున పంచాంగ శ్రవణం వినడానికి అందరూ ఆశక్తి చూపిస్తారు. ఎందుకంటే తమ సంవత్సర కాల జాతక ఫలితాలు ఏ విధంగా ఉంటాయి? తెలుసు కోవాలని, అలాగే దేశంలో వాతావరణ ప్రభావం, పంటలు ఎలా పండుతాయి? ధరలు ఏ విధంగా ఉంటాయి? అనే విషయాలతో పాటు ముఖ్యంగా మన దేశ రాజకీయ పరిస్థితుల ప్రభావం వల్ల మన దేశం ఏ విధంగా ఉండబోతుంది? వంటి అనేక విషయాలు పండితుల నోట తెలుసుకునేందుకు ఎంతో ఆరాట పడతారు. కాబట్టి మన కందరికీ ఉగాది ప్రత్యేకమే.

## తెలుగు రాష్ట్రాల వార్తలు

### రికార్డు బద్దలు కొట్టిన నాటు నాటు పాట

చరిత్ర సృష్టించిన 'ఆర్ ఆర్ ఆర్ ' సినిమాలో 'నాటు నాటు' కు ఆస్కార్ అవార్డు రావడంతో ప్రతీ తెలుగు వారి మనస్సు ఆనంద భరితం అయ్యింది.

ముఖ్యంగా మన తెలుగు పాటకు ఆస్కార్ రావడమే కాదు, మన తెలుగు భాషకే వచ్చినంత ప్రజలు ఆనంద భరితులవుతున్నారు. మనం, మన భాష ప్రపంచానికే కాదు! మన దేశంలోనే చాలా మందికి, ముఖ్యంగా నార్త్ లో సౌత్ ఇండియన్స్ అంటే మనం తమిళ్ వారుగా మాత్రమే మనకి గుర్తింపు. ఇంకా ముందు ముందు మన సినిమాలకే కాక మన భాషకి, మన ప్రజలకి కూడా ఇంకా, ఇంకా గుర్తింపు, ప్రాచుర్యం రావలసిన అవసరం ఎంతైనా ఉంది .

తెలుగు రాష్ట్రాల్లో వడగళ్ల వాన , అకాల వర్షాలతో భారీ పంట నష్టం జరిగింది.
టీఎస్ పీ ఎస్సీ పరీక్ష పేపర్ లీకేజ్ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంచలనంగా మారింది. దీనివల్ల టీ ఎస్ పీ ఎస్సీ టౌన్ ప్లానింగ్ తో పాటు గ్రూప్ 1 పరీక్షను రద్దు చేశారు. అంటే మన విద్యా విధానంలో కష్ట పడి చదివేవారికి ఇవన్నీ చూస్తే ఎలా ఉంటుంది? ఇక తల్లిదండ్రుల పరిస్థితి? ఇక మన దేశాల నుండి విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడ విద్యార్థుల మీద ఆ దేశాల వారికి నమ్మకం ఎంత ఉంటోందో మన వేరే చెప్పనవసరం లేదు. అంతే కాదు మన దేశ విద్యా విధానం మీద మిగిలిన దేశాల వారు కూడా చిన్న చూపు చూస్తారు కదా !
విద్యార్థుల కందించే నాణ్యమైన చదువుతో పాటు వాళ్ళు చదివిన చదువుకు నిజాయితీతో కూడిన పరీక్షా విధానం, మోస పూరితం కానీ result కోరుకుంటారు స్టూడెంట్స్ అంతా కదా! మన ప్రభుత్వం ఎందుకు వీటినన్నిటిని కట్టుదిట్టంగా అమలు చేయడం లేదు? అనేది కష్టపడి చదువుకునే విద్యార్థుల, తల్లిదం-డ్రుల ప్రశ్న.
పట్టభద్రుల ఎన్నికల్లో అధికార వైసీపీ ప్రభుత్వానికి టీడీపీ షాకిచ్చింది . ఈ సందర్భంగా టీడీపీ కి మద్ద-తు తెలిపిన ప్రతీ ఒక్కరికీ ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఓటు అనే ఆయుధంతో అంబేద్కర్ స్ఫూర్తితో ఓట్లేశారు అని వ్యాఖ్యానించారు.
ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల గురించి సజ్జల .. అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ ఎమ్మె-ల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు వైఎస్సార్సీపీ ని బాగా ఆదరించారంటూనే, ఫలితాలలో మాత్రం టీడీపీ బలం పెరిగిందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికలతోనే ఏదో అయిపోయింది అని అనుకోవద్దంటూ ప్రతి పక్షాలకు కౌంటర్ ఇచ్చారు. అలాగే ఈ ఫలితంతోనే టిడిపి బలం పెరిగిందని అనడం హాస్యాస్పదం అని సజ్జల పేర్కొన్నారు.
ఆంధ్రప్రదే ముఖ్యమంత్రి జగన్ 11 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 700 కోట్ల రూపాయలు విద్యా దీవెన పథకం కింద నాలుగో విడత బటన్ నొక్కి జమ చేశారు.
2021 లో ఉగాది రోజున మన వీడియో పత్రిక ప్రారంభమై మన రచయితల సహాయ సహకారంతో, పాఠక దేవుళ్ళ ఆదరణతో మన పత్రిక ముందుకు దూసుకుపోతోంది. వీడియో పత్రికతో పాటు, మన సంగీతానికి కూడా స్థానం కలిగించాలి అని ప్రజలు కోరుకోవడం తో "స్వర రాగ స్రవంతి" అనే శీర్షిక కూడా మన పత్రిక ప్రారంభించడం జరిగింది. ఎందరో గాయనీ గాయకులు తమ గాన మాధుర్యాన్ని ప్రేక్షకులకు అందిస్తు-న్నారు. అలాగే గాయనీ గాయకులంతా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల నుండి ఎంతో అభిమానాన్ని పొందు-తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. చాలామంది మెసేజ్ పెట్టడానికి బద్ధకిస్తున్నాం అని , మాకు చేతకావడం లేదు అని, నాకు ఎప్పటికప్పుడు ఫోన్ చేసి, వారి అభినందనలు తెలుపుతున్నారు.
మన "చైతన్యం సంకల్పబలం వీడియో" పత్రికను, అలాగే "స్వర రాగ స్రవంతిని" ఆదరిస్తున్న ప్రేక్షకు-లకు మా రచయితలూ, గాయనీ గాయకుల తరపున, చైతన్యం పత్రిక తరపున ప్రత్యేక కృతజ్ఞతలు. మన ప్రజలందరికీ మరొక్క సారి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సంవత్సరం అందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటూ ... సర్వేజనా: సుఖినోభవంతు.



తీగవరపు శాంతి

# పూరి జగన్నాధ స్వామి  వైభవం

డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ



పూరి జగన్నాధుని రధయాత్ర తెలుగువారికి అత్యంత ప్రీతి పాత్రమై నదీ.కాని ఆ స్వామికి సంబంధించిన పురాణగాధ సంపూర్ణంగా కొద్దిమందికి మాత్రమే తెలుసు.

స్కాందపురాణాంతర్గతమైన జగన్నాధ క్షేత్ర మాహాత్త్యాన్ని యధామూ లంగా, సరళ, వ్యావహారిక భాషలో అనువదించి మన పాఠకులకు ప్రతి నెల అందిస్తున్నాము.   చదవండి, చదివించి మోక్షాన్ని పొందండి.

- సంపాదకురాలు

**45.వ అధ్యాయం**

దమనక భంజనవిధి.

( వాసంతిక)

దమనకము అనునది ఒకరకం గడ్డి. పూర్వం నారాయణుడు దమనకుడు అను రాక్షసుని సంహరించాడు. ఆరాక్షసుడు ఈ గడ్డిరూపంలో భూలోకంలో ఉన్నాడు.

చైత్రశుక్ల త్రయోదశిరోజున దమనకము అను ఈ గడ్డిని వేళ్లతోసహా పీకి తీసుకు రావాలి.అష్టదళ పద్మం ముగ్గువేసి,దాని చుట్టూ ఈ గడ్డిని ఉంచాలి.ఆ పద్మంపై జగన్నాధుని అర్చామూర్తిని ఉంచాలి.

లక్ష్మి, సత్యభామలను ఇరువైపుల ఉంచాలి.ఆరోజు రాత్రి స్వామిని గీత,నృత్య,వాద్యాలతో అర్చించాలి (1-8)

మరుసటిరోజు తయోదశి రోజున స్వామిని ఈవిధంగా ప్రార్థించాలి." స్వామి! ముల్లోకాలకి కంటకుడైన దమనకుని సంహరించావు.ఆరాక్షసుడు ఇప్పుడు ఈ గడ్డిరూపంలో ఉన్నాడు.ఈవిధంగా రాక్షసుడు గడ్డి రూపంలో ఉన్నందుకు ఆనాడు నీవు ఆనందించావు.



**ఇప్పుడుకూడా నీకు ఆనందం కలిగించుగాక" అని ప్రార్ధించి,స్వామి చేతిలో ఉంచాలి.**



ఆరాత్రంతా నృత్య, గీతాలతో స్వామిని అర్చించాలి. (9-12)

ఉదయాన్నే అర్చామూర్తిని తీసుకువెళ్లి, స్వామి విగ్రహందగ్గర ఉంచాలి.

" పూర్వం హిరణ్య కశిపుని సంహరించి పేగులు మెడలో వేసుకున్నావు. అదేవిధంగాఈ దమనక తృణాన్ని నీశరీరంపై ధరించు" అని ప్రార్థించి,ఆ గడ్డిని స్వామి శరీరంపై ఉంచాలి.

ఈ సమయంలో స్వామిని దర్శించుకొన్న వారికి సంసార దుఃఖాలు నశిస్తాయి.

స్వామి శిరస్సుపై ఉన్న దమనక గడ్డి తీసుకొని తలపై ఉంచుకున్నవారికి పాపాలునశించి,విష్ణుపురానికి చేరుకుంటారు.(13-16)

స్కాంద పురాణంలోని వైష్ణవ ఖండంలో దమనకభంజనంఅనునలభైఐదవఅధ్యాయం సమాప్తం.



# శ్రీ విశ్వనాథ ఆశ్రమం

శ్రీ బోధానందపురి స్వామి వారు చింతలపూడి మఠాధిపతిగా ఉండేవారు. వారు మళయాళ ప్రాంతం నుంచి వచ్చిన మహా-సాధువు. భారతదేశమంతా పర్య-టించి చివరికి చింతలపూడిలో శ్రీ బండి బాబూరావుగారు అభ్య-ర్థన మీదట చింతలపూడికి వచ్చి విశ్వనాథాశ్రమం ఏర్పాటు చేసి ఎన్నో ఏళ్లపాటు వేలాదిమంది జీవితాల్ని తరింపజేసే ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిం-చారు. యోగినీమాతగా ప్రసిద్ధి పొందిన సాధూమూర్తి ఎన్నో చోట్ల భాగవత ప్రసంగాలు చేసి ఆశ్రమ నిర్వహణ బాధ్యతలు చూశారు. నాకు ఊహ తెలిసిన దగ్గర నుంచీ నేను ఆశ్రమంలో ఎన్నో ఆధ్యాత్మిక ప్రసంగాల్ని విన్నాను. అవి నాలో బీజ రూపంలో ఉండడం వల్లే నా జీవితంలో ఎన్నో ఆటుపోట్లు తట్టుకుని ని-లబడ్డాను. ఈ శ్రీ బోధ అంతా ఆ ఆశ్రమం గురించీ, అక్కడి పావన వాతావరణం గురించీ, అక్కడ ఉన్న అమాయక భక్తుల గురించీ, అక్కడి మొక్కలు, పూలు, అమ్మవారి, శంకర భగ-వత్పాదుల గురించీని. ఆ వా-తావరణం ఇప్పుడు మీరెవరూ చూడలేరు, అది మేము అంటే నేనూ, మా అన్న భువన చంద్ర, మాలాంటి మరెందరి అమాయక ప్రాణులమో ఒక exalted state of consciousness ని బాల్యం మాదకతలోనే అందుకున్నాం. ఈ పుస్తకం మీరు చదవకపోతే, అప్పుడు అక్కడ ఏం జరిగిందో మీకు తెలుసుకోకపోతే, definite గా మానవ జీవన ఆవిర్భావంలో-ని ఉదాత్తతని miss అవుతారు. అనుక్షణం ఆ spirit ని మనసులో కొలువుంచుకున్నారు అన్నయ్య రచించిన. 'శ్రీ బోధ', 'బోధానందామృతం', 'వాళ్లు', 'వాళ్లు-2' , 'పాదచారి' ఈ పుస్తకా-లన్నింటిలోనూ శ్రీ బోధానందపు-రి స్వామి బోధనా స్మృతులు నిండి ఉన్నాయి. ఈ తరం పిల్లల ధోరణి మారిపోయిందని బాధపడడం కాదు, వాళ్లకి నిజమైన తాత్విక చింతనని అలవాటు చేయాలి. ఈ పుస్తకాలు తెప్పించుకుని చదివి ముందు పెద్దవాళ్లు సరైన ఆలోచనలోకి వస్తే, తర్వాతి పని దానంతట అదే జరుగుతుంది. నేను అన్నయ్య రాసిన అన్ని పు-స్తకాలూ తెప్పించుకుని చదు-వుతున్నాను. ఎందుకంటే ఆ గాలి నేను పీల్చాను, అక్కడి వా-తావరణంలో నేను గడిపాను. అందుకనే అది నా జీవం.

శ్రీమతి రమా సుందరి...
చింతలపూడి



# కూ .... ఛుక్....ఛుక్



"దేముడు ఎక్కడ ఉంటాడు?" అడిగాడు జిజ్ఞా సి. "లేనిదెక్కడా? నీలో ... నాలో.. అందరిలో .. అన్నిట్లో వున్నాడు" చెప్పా డు విజ్ఞా ని. "ఓహో ...! అలాగైతే మరి ఈ వ్రతాలు, పూజలూ, తపస్సులూ, గుళ్ళూ,గోపురాలూ,అభిషేకాలూ, ప్రాసాదాలూ ఇవి అన్నీ దేనికో?" నవ్వా డు జిజ్ఞా సి. "ఎముకల్ని కప్పే శరీరం ఉండగా వస్త్రా లెందుకు ధరిస్తున్నావు? నడవడానికి పాదాలుండగా వాటికి చెప్ పుల్ని ఎందుకు తొడుగుతున్నావు? "తనూ నవ్వి అన్నాడు విజ్ఞా ని. "నా ప్రశ్నకి సమాధానం దాట వేస్తున్నా వు అవునా?" సీరియస్ గా అన్నాడు జిజ్ఞా సి. "అసలు నీ ప్రశ్న తప్పు. దేవుడు ఎక్కడ ఉంటాడు?" అడిగాడు. అంటే దేవుడు నీలో లేడని నువ్వు నిర్ధారించుకున్నట్టేగా? ఆయన లేకపోయినా నువ్వు ఉండగలుగుతున్నానని అనుకుంటే ఆయనతో నీకేం పనీ ?బోలెడు కోరికలు కోరతా వు. అంతేగా!" తనూ తీవ్రంగానే అన్నాడు విజ్ఞా ని. ఇద్దరి మాటలూ వింటూ నవ్వు కున్నాడో సన్యాసి. సంభాషణ సాగుతూనే ఉంది. అవిశ్రాంతంగా రైలు పరిగెడుతూనే ఉంది. ఎందరో మనుషులు. ఎన్ని ప్రాంతాలవారో! ఎన్ని భాషలు వినిపిస్తూన్నా యో!! పుట్టి రెండు నెలలు కూడా దాటని పిల్లలతో పాటు కాటికి కాళ్ళు చాచుకున్న వారుకూడా ఆ రైల్లోనే పయనిస్తున్నా రు. "మా అబ్బాయికి కొడుకు పుట్టాడండీ! వంశాంకురం! ఆనందంగా అన్నదో ఆవిడ పక్కావిడతో. "ఎంత అదృష్ట వంతులూ..!" నిట్టూర్చింది పక్కావిడ. "అదేంటీ విచారంగా ఉన్నారు?" అడిగింది మొదటావిడ. "ఏం చెప్పమంటారు లెండి. ఒక్కగానొక్క కొడుకు.వాడికి పెళ్ళైన పదేళ్ళకు ఇంకో కొడుకు పుట్టాడు. ఎంత ఆనందపడ్డామో! కానీ ఆ విధంగా వున్నది చూశారూ ... అది మిమ్మల్ని నిట్టనిలువునా ముంచేసింది. పుట్టినవాడి వాడి జాతకం ఏమిటో గానీ, వాడు పుట్టిన ఏడాదికే నా కొడుకూ, కోడలూ వాడూ కూడా ప్రమాదంలో సామాజిక విలువల మాసపత్రిక సెపటేంబర్ 2016 5 చనిపోయారు. ఇప్పుడు ఈ లోకంలో మేమిద్దరం మిగిలి ఉన్నాం. మాతో పాటు మా వంశమూ అంతరించి పోయింది!". గట్టిగా నిట్టూర్చి పైట చెంగుతో కళ్ళుతుడుచుకుందావిడ. "అయ్యో! సానుభూతిని ప్రకటించింది మొదటావిడ. "ఎట్టకేలకి అంటే చిట్టాచివరికి మా వాడూ ప్రయోజకుడయ్యాడోయ్! దొరికింది ప్యూన్ ఉద్యోగమై నా, సేల్స్ టాక్స్ డిపార్టు మెంటులో దొరికింది .. !" ఆనందంగా అన్నాడో నడివయస్సాయన. "భలే మాట చెప్పా వోయ్..! సంబంధాలు చూడమంటావేమిటీ?" ఉత్సాహంగా అన్నాడు ఆయన మిత్రుడు. "నేనూ అదే ఆలోచనలో ఉన్నాను. అయినా అన్నీ కలిసి

రావాలిగా?" చిన్నగా నవ్వి అన్నాడు నడివయసాయన. "తమరితో నాకు పరిచయం లేదు కానీ, నాపేరు అయోధ్యారావు. "x" కులస్థుడిని. ఒక వేళా మీదీ అదే కులం అయితే, ఇదిగో నా చిరునామా. మీ వాడికి సంబంధం చేసేప్పుడు మా విషయం గుర్తు పెట్టు కోండి. ఒక వేళా మీరు మా కులం వారు కాక పోతే మీ పరిచయస్థుల్లో ఎవరైనా మా కులం వారుంటే వారికీ కార్డు ఇవ్వండి. సంబంధాల కోసం తిర గని ఊరు లేదు." జేబులోనుంచి విజిటింగ్ కార్డొటి నడివయస్సా-యనకి అందించాడు మూడో వ్యక్తి. "కూల్డ్రి.. కూల్డ్రి .." కూల్డ్రింక్స్ అమ్ముకుంటూ అరిచాడు రైల్వే కేటరింగ్ వాడు. "మాస్టారూ .... ఇవి చూడ్డానికి బాగుంటాయి గానీ, తాగింత రువాత కానీ తెలియదు అసలు విషయం. ఒకటే గ్యాసూ, భయంకరమై న ఎసిడిటీ! త్రేన్పులేక తలా ప్రాణం తోకకి వస్తుందనుకోండి.!" పక్క సీటు వాడితో అన్నాడు ఓ అనుభవజ్ఞుడు. "ఆ ...! రోజూ తాగుతామా?" నిర్భయంగా ఓ కూల్ డ్రింక్ కొని డబ్బులిచ్చి సొంతం చేసుకుని అన్నాడు పక్క సీటు వాడు. "గాడ్ ఈజ్ నో వేర్ " అన్నాడు మళ్ళీ జిజ్ఞాసి. "గాడ్ ఈజ్ నో వేర్ కాదు.... గాడ్ ఈజ్ నౌ హియర్" అన్నాడు. జిజ్ఞా సి లో విజ్ఞా ని. (గాడ్ ఈజ్ నౌ హియర్.) "ఆ మాట అన్నది భగవాన్ సత్య సాయి బాబా వారు", క్లారిఫై చేసాడో సాయి డీవోటీ. "మనిషి నమ్ముకోవలసింది కంటి కి కనపడని దేముడిని కాదు....స్వశక్తిని. "స్పష్టం గా అన్నాడో నూటు వాలా. "ఆ మాట నిజమే ..... కానీ, స్వశక్తిని నమ్ముకోవాలన్నా మనకి శక్తి ఉండాలిగా! ఆ శక్తి నిచ్చేదే దైవం. యా దేవీ సర్వ భూతేషూ శక్తి రూపేణ సంస్థితా , మనో రూపేణా సంస్థితా , ప్రాణ రూపేణా సంస్థితా , బుద్ధి రూపేణ సంస్థితా etc...etc అని మన పెద్దలు ఎప్పుడో చెప్పా రుగా ...!" తన వాదనని బలంగా వినిపించాడో ఆస్థికుడు. "అయ్యా .... ఎవరి భావాలు వారివీ ..... ఎవరి మతం వారిదీ... మొదట్లో నేనూ హిందువునే! కానీ నాకు నా దేవుడ్ని దర్శిం చుకోవ-డానికి కూడా అర్హత లేదన్నారు. మతం మారి క్రీస్టియన్నయ్యాను. ఆఖరికి అమెరికాలో కూడా కొన్నాళ్ళున్నాను. అక్కడ కూడా తెలుపు నలుపుల తేడా చూసి విరక్తి పుట్టి ప్రస్తుతం ఏ మతాన్ని అనుసరించకుండా నా మనసు చెప్పి నట్టు నడుచుకుంటున్నాను. అన్ని చోట్లా నలుపు తెలుపు పసుపు ఎరుపు తేడాలున్నాయి. ఇంకా ఉన్న వాళ్ళ కీ లేని వాళ్ళ కీ మధ్య ఉండే అగాధం ఎన్ని కోట్ల సంవత్సరాలు గడిచినా పూడేది కాలేదని తెలిసిపోయింది. దేముడున్నాడా? లేడా? అనే ప్రశ్న అసలెందుకూ? ఉంటే, ఆయన మానాన ఆయనుంటాడు. మన మానాన మనం ఉందాం!" అన్నాడు మరో కర్మచారి. "బాబూ ఈ పుట్టు క అనేది గత జన్మల పునాది మీద నిర్మించబడింది. ధర్మసూత్రాలు అందరికీ తేలికగా అర్థం కావు. ప్రారబ్ధమూ, సంచితమూ అని అనేక విషయాలున్నాయి. మనం గత జన్మలో చేసిందే ఈ జన్మలో ఫలంగా లభిస్త ుంది . మంచి చేస్తే సత్ఫలితం, చేదు చేస్తే చెడు ఫలితం లభిస్త ుంది", నస్యం పట్టు పట్టి అన్నారో ఆచార్యుల వారు.

6 సామాజిక విలువల మాసపత్రిక సెపటెంబర్ 2016

"దీన్నే అంటారు అజ్ఞా నమని. తరతరాలుగా మనిషిని మనిషే మతం పేరు మీదా, కులం పేరు మీదా, దేముడి పేరు మీదా, దయ్యాల పేరు మీదా, గతజన్మ ఫలం మీదా ఇలా రకరకాల పేరిట ఘోరంగా వంచిస్తున్నా రు. మనిషికి అర్థం కానీ భాషలో ఏవేవో చదవడం, అదేమిటంటే శాస్త్ర వాక్యం అని జనం నోరు మూయించడం కదూ! యీసడించాడో నాస్తికుడు. "ఇదేమిటని ఇంత గాఢం గానూ ఇతర మతాల వారి ముందు అనగలవా?నీలాంటి వారుండబట్టే నేడు మనం లోకానికంతటికీ చులకనై పోయాం. వల్లించేవి ABCD లు అవి గాక వేరే ఏం మాట్లాడ గలవూ?" హెచ్చరింపుగా అన్నాడు ఆస్థికుడు. తగాదా ముదిరింది. కొందరు ఒకరికి సపోర్టు గా వస్తే మరికొందరు ఇంకొ కరికి సపోర్టు గా నిలబడ్డారు. ఆస్తిక -నాస్తిక వాదం కాస్తా మత వాదంగా మార్పు చెందింది. నమ్మటం మంచిదని ఒక్కడంటే నా మతం గొప్పదని మరొకడు. మీ కులం వల్లే హిందూయిజం సర్వ నాశ నం అయిందని ఒకరంటే మీ కులం వల్లే అని మరొకరు. మొత్తానికి కుల మత వర్గ వైషమ్యాలు అన్ని కంపార్టు మెంట్లకి వ్యాపించే విధంగా వృద్ధి చెందబోయింది. సడన్ గా ఓ పెద్దాయన లేచి నిలబడ్డాడు. "స్టాప్" అని గట్టిగా అరిచాడు. చాలా మంది మాటలు ఆపారు.

"ఎందుకయ్యా! తిట్టు కుంటారూ? ఎందుకు కొట్టు కుంటారు? రాముడూ రహీమూ ఎప్పుడైనా కొట్టు కున్నారా? అస్సలెప్ పుడైనా తిట్టు కున్నారా? కృష్ణు డూ క్రీస్తూ మీలాగా ఎప్పుడైనా ద్వేషి ంచుకున్నారా? పోనీ మీ దగ్గర కొచ్చి మీ సపోర్టు ఏమై నా అడిగారా? మట్టిలో పుట్టి మట్టిలో పెరిగి మట్టిలో కలిసిపోయే మనకి నిజంగా ఈ కులాలూ మతాలూ అవసరమా? ఇంతమంది ఇన్ని విధాలుగా అరచుకుంటున్నా కొట్టు కోవడానికి సిద్ధపడినా, ఈ రై లు చూడం డి......అది ఎవ్వరినీ పట్టించుకోలేదు. తన దారిన తాను అవిశ్రాంతంగా గమ్యం వైపు సాగిపోతూనే ఉందిగా! మనం కేవలం ఈ లోకానికి వచ్చిన అతిథులం. అంతే! పుట్టాం . పెరిగాం.... కొంత కాలం ఉంటాం. ఆ తరువాత నిశ్శబ్దం గా నిష్క్రమిస్తాం. వచ్చేటప్పుడు ఖాళీ చేతులతోనే వచ్చాం. వెళ్ళేటప్పుడు ఇక్కడ కూడా బెట్టిన వన్నీ ఇక్కడే వదిలేసి ఖాళీ చేతుల్తో వెళ్లిపోతాం. ఆ నేల తల్లిని చూడండి. కోటీశ్వరుడినైనా, కూలివాడినైనా, బాలుడినైనా వృద్ధుడినైనా ఏ మతం వాడి నయినా ఏ కులం వాడినయినా ఒకేలా తన వొడిలో దాచుకుంటుంది. అలాగే ఏ నదీ కూడా మనిషిదాహాన్ని తీరుస్త ుంది కానీ కుల గోత్రాల్ని అడగదే! గాలీ, నీరూ, నింగీ, నేలా సమవర్తులే ... సూర్య చంద్రాదులతో సహా.

బాబూ బ్రతికుంటే నాల్రోజులు హాయిగా బ్రతుకుదాం. ఇంకొ కరిని బ్రతకనిద్దాం. మన ఆయుష్షు తీరేదాకా హాయిగా ఉండి ఆ పైన వచ్చిన చోటికి వెళ్లి పోదాం. అంతే గానీ అనవసరపు చర్చలూ రాద్ధాంతాలూ ఎందుకు నాయన లారా,' అన్నాడు. జనాలు చల్లబడ్డారు. గాలి తెరలు కంపార్ట్మెంట్ లోపలికి వచ్చి అందర్నీ ఆప్యాయంగా తడిమాయి. ఆగని నిలవని కాలంలో లాగ రైలు బండి తన గమ్యం వైపుకి దూసుకుపోతోంది ...... బతుకు బండి లాగా!!

మళ్ళీ కలుద్దాం

.భువనచం ద్ర

# శ్రీ శోభక్రుత్ నామ సంవత్సరానికి (2023-24) ఆహ్వానం పలుకుదాం

ఆచార్య మత్స్యరాజ హరగోపాల్

కాలానికి కొలమానం సంవత్సరం.

కా : అనగా శుభమును
 : అందించునది.

తెలుగు సంవత్సరాలు అరవై (60)

ప్రభవ : మొదటిది,
అక్షయ : చివరిది `

శోభను కలిగించేది రాబోయే శోభక్రుత్ నామ సంవత్సరం. (22మార్చి,2023).
'శుభక్రుత్' అంటే శుభములను కలిగించునది.
మన ఆయుర్దాయము వంద (100) సంవత్సరాలు.
'అందుకే శతమానం భవతి'అంటారు.
సంవత్సరంలో ఋతువు ఆరు (6)
1. వసంతము (Spring), 2 గ్రీష్మము, 3. వర్ష (Rain), 4. శరత్, 5. హేమంతం, 6. శిశిరం
తెలుగుమాసాలు (నెలలు) 12. మొదటిది చైత్రం. పౌర్ణమి (Full Moon), చిత్తా నక్షత్రముతో కూడిన మాసం చైత్రం.
సూర్యుడు మేషరాశిలా ఉంటాడు.



వసంత ఋతువు, చైత్రమాసం (Month) శుక్లపక్షం, పాడ్యమీ తిథిరోజు వచ్చేది ఉగాది.
ఈ సంవత్సరం (2023)లో 22మార్చి బుధవారం రోజున 'శోభక్రుత్' నామ సంవత్సరం ప్రారంభం అవుతుంది.
ఉ : ఉత్తమమైన

గా(గం) : జ్ఞానం (knowledge)
'ఆది యందు గది, ఉగాది.

సరైన జీవన విధానానికి (Life Style) ఉపకరించే విద్యను నేర్చుకోవడానికి ప్రారంభమైన దినమే ఉగాది.
శాస్త్రప్రకారం చైత్రశుద్ధ తిథి (పాడ్యమి) రోజు ఉగాది ఉత్సవాు (పండుగ) జరుపుకోవాలి.
వసంత ఋతువు ప్రాశస్త్యమైంది.
'ఋతునామ్ కుసుమాకర'`
అన్ని ఋతువులో నేను వసంత ఋతువును (శ్రేష్ఠ ఋతువును!) అంటాడు శ్రీకృష్ణభగవానుడు

భగవద్గీతలో. పంచ భూతమైన ప్రకృతి వసంత ఋతువులో పు-కరిస్తుంది. మోడువారిన చెట్లు చిగురిస్తాయి. కోయిలలు తమ మధురగానాన్ని ,స్వరాన్ని వి-నిపిస్తాయి. ఆకాశం నిర్మలంగా ఉంటుంది. మన జీవితాలు ప్రకృతిలో ముడివడిన-టువంటివి.

**ఉగాది పచ్చడి సేవనం**

మానవ జీవనంలోని సుఖ`- సంతోషాలు, దుఃఖాలు, కష్టాలు అన్నీ ఉగాది పచ్చడికి ప్రతీకలు.

పచ్చడిలో

వేపపువ్వు (చేదు), 2. మామిడి (వగరు), 3. కొత్తచింతపం-డు (పుపు), 4. మిరియాపొడి (కారం), 5. మిరప, 6. సైంధవ వణం (ఉప్పు) ఉండాలి. ఆయు-ర్వేద రీత్యా వీటికి కఫ, వాత, పిత్త దోషాను తొగించే క్షణమున్నాయి. అందువల్ల మన తొగు ఉగాది రోజు ఉగాది పచ్చడి సేవనం ము-ఖ్యమైనది.

**పంచాంగ శ్రవణం**

మన సనాతన హైందవ ధర్మంలో కాలానికి కొలమానం సంవత్స-రం. అయితే మానవ జీవనంపై నవగ్రహ ప్రభావం ఉంటుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

**పంచాంగం**

పంచ `అయిదు, అంగాలు ` - భాగాలు.

అవి. 1. తిథి, 2. వారము, 3. నక్ష-త్రము, 4. యోగము, 5. కరణము. పంచాంగ శ్రవణం ద్వారా 'శుభకృ-త్' నామ సంవత్సరంలో రాబోయే పరిస్థితును, భవిష్యత్‌వాణి ద్వారా తెలుసుకోవచ్చు. ఈ సంవత్స-రంలో మనము 'మంచి కా-ర్యాచరణ, నడవడి ద్వారా మన కర్తవ్యాన్ని ధర్మాన్ని నెరవేర్చాలని సనాతన ధర్మప్రబోధం.

ఈనాడు మన హిందూ యువతరం ముఖ్యంగా మన.తె-లుగు వారు మన పండుగలకు దూరమయినట్లుగా కనిపిస్తుం-ది. (మన దేశంలో, విదేశాల్లో-నూ) అయితే మూలం (Roots) బలంగా ఉంటేనే చెట్టు బలంగా ఉంటుంది. మన ధర్మంలో ఒక్కో పండుగకు ప్రత్యేకత, విశి-ష్టత ఉంది. విదేశాల్లో ఉంటున్న మనవారికి మన సంస్కృతీ, సాం-ప్రదాయాలను, కట్టుబాట్లను సనాతన ధర్మ ప్రాశస్త్యాన్ని తద్వారా



మన జీవితా-ల్లో భాగాలైన 'ఉగాది' లాంటి పండుగ విశి-ష్టతను మన యువతకు తెలుపుదాం. తద్వారా 'వసుధైవ కుటుంబక-మ్'. 'సర్వేజ-నాః సుఖినో భవంతు'' అన్న మన సనాతన ధర్మాన్ని ప్రపంచం నలు దిక్కులా చాటుదాం.

ఏ దేశమేగినా ఎందు కాలిడిన. ఏ పీఠ మెక్కినా ఎవరెదురై-నా * పొగడరా నీ తల్లిభూమి భారతిని ,* నిలపరా నీ జాతి నిండు గౌరవము( రాయప్రో-లు సుబ్బారావు),. స్వామి వివే-కానంద ఉద్బోధించిన రీతిలో ,ఉత్తిష్ఠ, జాగృత. ప్రాప్యవరాన్నివో-దిత(Arise, Awake,Stop not till you reach the goal ) మన తెలుగు వారి నూతన సంవత్సర ఉగాది రోజు మనమందరం మన ధర్మ. దేశ. జాతి గౌరవాన్ని విశ్వం-లోనలుమూలల ఇనుమడింప చేద్దామంటూ ప్రతిజ్ఞ గావిద్దాం. ఈ రోజు నూతన సంవత్సరాన్ని ఆహ్వానిద్దాం, ఆస్వాదిద్దాం

# శోభకృతు వాసంతమా! స్వాగతం

శోభకృతు వసంతమా స్వాగతం.
ప్రియతమ వర్షోత్తమా స్వాగతం

వసంతానివో  శిశిరానివో నీవు
మాపాలిట శాపానివో వరానివో నీవు
వద్దన్నా వచ్చేటి అతిథివమ్మనీవు
అందులకే ఈ స్వాగతం
మర్యాదా దక్కుతుంది.
మాటైనా మిగులుతుంది.

కాలచక్ర గమనంలో ఒక వలయానివి నీవు
విలయాలను తేకమ్మా వరాలనూ ఈయకున్న.
విశ్వశాంతి విస్తరింప విత్తనాల వెదజల్లు
విశ్వంభర పులకరింప ఎదలెల్లా జలదరింప.

ఎవరో వస్తారని ఏదో చేస్తారని
ఎదురు చూచు అర్భకులం
అలుపెరుగని ఆశతోడ
నిరీక్షించు మానవులం
సాదరాన స్వాగతించు
స్నేహ హస్త మందుకొనుమ

ఆదరాన సేదతీర్చి
అంతొ ఇంతొ శుభము నిమ్మ!

-శ్రీమతి  అలివేలు మంగ మొక్కరాల

# శ్రీకృష్ణుడు - యుధిష్ఠిరుడు

శ్రీమతి కొలచిన సౌజన్య


మహాభారతములో ఒక ముంగీస యుధిష్టరుడు చేసిన రాజసూయ యాగ స్థలమనకు వచ్చిన వివరణ ఉన్నది. యాగపరిసమాప్తి అయిన తరువాత యుధిష్టరుడు బ్రాహ్మణులకు విరివిగా దాన ధర్మములు తృప్తిగా చేసి వారికి మృష్టాన్న భోజనములు గొప్పగా చేసినాడు. ఆ సమయములో ఒక ముంగీస అక్కడికి వచ్చి, అక్కడ భోజనము చేసి చేతులు కడుగుకున్న నీటి యందు పొర్లి పొర్లి తన శరీరమును చూచుకుంటున్నది. దాని అర్ధ శరీరము స్వర్ణ మయముగా ఉన్నది. ఈ వింతను చూచిన యుధిష్టరుడు దీనికి కారణము ఏమైయి ఉండవచ్చునని శ్రీకృష్ణుని అడిగినాడు. దానికి శ్రీకృష్ణుడు సమాధాన ముగా "ఒకప్పుడు ఒక పేద బ్రాహ్మణుడు తన ఇంటికి వచ్చిన ఒక అతిథికి తన కుటుంబమునకంతా ఉన్న కొద్దిపాటి ఆహారమునంతా ఆ అతిథికి తృప్తిగా పెట్టివేసి ఆ కారణముగా ఆ కుటుంబమంతా ఆ రోజు నిరాహారులై ఆకలితో ఉండిపోయినారు. ఆ అతిథి భోజనము చేసిన తరువాత చేతులు కడుగుకున్న నీటియందు ఈ ముంగిస పొర్లినది. దానితో దాని సగము దేహము స్వర్ణమయ మైనది. అప్పటి నుండి తన మిగిలిన అర్ధ శరీరము స్వర్ణమయము చేయవలెనన్న ఆశతో ఎన్నో స్థలములలో ఆ విధముగా అన్నదానములు చేసిన తరువాత చేతులు కడుగుకున్న నీటియందు పొర్లుతూ ఉన్నది. కాని ఎక్కడా దాని ఆశయము ఫలించలేదు. ఇక్కడ యుధిష్టర మహారాజు గొప్ప యాగము చేసి బ్రాహ్మణులకంతా ఎంతోమందికి దాన ధర్మములు చేసి మృష్టాన్న భోజనములు పెడుతున్నాడని ఇక్కడికి వచ్చి అలా పదే పదే చేతులు కడుగుకున్న నీటియందు పొర్లుతున్నది. కాని దాని ఆశ ఫలించలేదు. అంటే ఇంత గొప్పగా చేయబడిన విందు కూడా ఆ బ్రాహ్మణుడు చేసిన అతిథి సత్కారమునకు సరితూగ లేకపోయినది" అని అన్నాడు. దానితో యుధిష్ఠిరునికి ఉన్న కొద్ది అహంకారము కూడా తొలగిపోయినది. అతడు తనే ఎంతో గొప్పగా బ్రాహ్మణ సత్కారములు జరిపిస్తున్నాననే భావము.

# పించను



ఎలెక్ట్రాన్

ఉదయం అయిదింటికల్లా పరబ్రహ్మం రెండిళ్ళావతలి పెరట్లోని కోడికూత వినగానే లేచి కూర్చున్నాడు. జరిగిన రాత్రి తొమ్మిదింటికి కొడుకు రాఘవ, కోడలు సుభాషిణీ రైల్వేస్టేషన్ కి పోయి, చెన్నై నుంచి మూడుగంటలు ఆలశ్యంగా వచ్చిన సూపర్ ఫాస్ట్ ట్రైన్ లోంచి దిగిన సుభాషిణి చెల్లెలు సుహాసినికీ, ఆమె భర్త ముకుందరావుకీ స్వాగతం పలికి, పన్నెండింటికి ఇంటికి తీసుకువచ్చారు. పరబ్రహ్మం అంతవరకూ మేలుకొని ఉండి, అతిథులిద్దరినీ మర్యాదపూర్వకంగా పలకరించి బయట అరుగుకి అనుకొని ఉన్న తనగదిలోకి పోయి పడుకొన్నాడు. అయినా కోడికూతని వినగానే, నిద్ర తీరని బద్ధకాన్ని వదిలించుకొని లేచి, కాలకృత్యాలు తీర్చుకొని, స్నానాదులు ముగించాడు. గూటిలోఉన్న తల్లిదండ్రుల చిన్న ఛాయాచిత్రానికి ఓ అగరువత్తి వెలిగించి చూపి, కళ్ళు మూసుకొని నమస్కారంచేసి, బయటి వసారాలో కూర్చుని దినపత్రిక కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు, గూటిలోపలి గోడకు అంతకు మునుపు చాలా దేవీదేవతల చిత్రాలు అతికించి చిన్నపాటి శ్లోకాలు చదివేవాడు. అయితే గరికపాటివారి ప్రవచనాలు విన్న తర్వాత, ధ్యాస కుదరని ధ్యానం నిరర్థకమని గ్రహించి అన్ని చిత్రాలనీ ఊడబెరికి, కేవలం తనకీలోకంలో అస్తిత్వం కలిగించి, పెంచి పెద్దచేసిన తల్లిదండ్రుల చాయా చిత్రానికి మట్టుకు స్థానభ్రంశం కలిగించలేదు.




దినపత్రిక ఎగిరివచ్చి వసారామెట్లమీద పడ్డంతో, వెంటనే లేచి తీసుకొని, మెట్లమీదే కూర్చుని అక్షరమక్షరమూ చదువుతూ కూర్చున్నాడు. ఏడింటికి కొడుకు రాఘవ కాఫీగ్లాసు తండ్రి చేతికందించి, తండ్రి చేతిలోని దినపత్రికను తీసుకొని ఇంట్లోకి వెళ్లిపోయాడు.

ఆ దినం ఒకటో తారీఖు. తామున్నది పట్టణం పొలిమేరల్లో ఉన్న ఓ చిన్న డాబాయిళ్ల గృహసముదాయంలో. మూడున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న పట్టణం బ్యాంక్ కి వెళ్ళి పించను తీసుకోవాలి. అక్కడికి దగ్గర్లోనే ఉన్న రైతు బజారుకు వెళ్ళి ఒకటీ

రెండు కూరలూ, పళ్లూ అవీ అతిథులకోసం తీసుకొద్దామనుకొన్నాడు. తొమ్మిదింటికి బయలుదేరి, ఒక అర కిలోమీటరు నడిచి ప్రధాన మార్గం చేరుకొని, అక్కడ షేర్ ఆటో ఎక్కాడు. రష్యా-ఉక్రైన్ యుద్ధకారణంగా పెట్రోలు ధరలు పెరగడంతో, ఇదివరలో పదిరూపాయలు తీసుకొనే ఆటో డ్రైవరు ఇరవై తీసుకొన్నాడు. బ్యాంక్ ఇంకా తెరవలేదు. ఎదురుగా ఉన్న పళ్ల దుకాణంలో చక్రకేళీ అరటిపళ్ళు కనబడ్డాయి. డజను 50 రూపాయిలిచ్చి కొన్నాడు. ఇక జేబులో మిగిలినవి అయిదు రూపాయలు మాత్రమే. బ్యాంకు గేటు పదింటికి తెరిచినా, కౌంటర్స్ వెనక ఉద్యోగులెవరూ కనబడలేదు. పించను కౌంటరు వెనక ఉద్యోగి పదకొండింటికి ప్రత్యక్షమయ్యాడు. క్యూ అప్పటికే ఏర్పడిపోయి ఇరవైమంది దాకా ఉన్నారు. క్యూలో తను మొదటివాడు. ఉద్యోగి తన కౌంటర్ని ఒక గుడ్డ బ్రష్ తో దులిపి కూర్చుని, ”సర్! నిన్నరాత్రి మా బ్యాంకింగ్ నెట్ వర్క్ కుప్పకూలింది. బాగుల్లో ఉంది. రెండు రోజులవరకూ బ్యాంకులోని అన్ని కౌంటర్స్ లోని వాళ్ళం గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవడం తప్ప ఏమి చేయలేం సర్!" అని ఒకటికి రెండుసార్లు తన అసహాయతను వ్యక్తపరుచుకొన్నాడు. పరబ్రహ్మం ప్రాణం ఉసూరు మంది.

నీరసంగా బయటకి అడుగు పెట్టాడు. సిటీబస్ స్టాప్ వద్ద అరగంట నిల్చున్నా బస్ రాలేదు. చేసేది లేక ఇంటిముఖం పట్టి అడుగులో అడుగు వేసుకొంటూ బయలు దేరాడు. మధ్యలో ఒక టీ బడ్డీలో టీ తాగుదామనుకొన్నా, బుల్లి పేపరు కప్పు టీ పది రూపాయలు. అక్కడే ఉన్న చెట్టుకింద ఓ పది నిముషాలు ఆగి విశ్రాంతి తీసుకొని, తర్వాత ముదిరిన ఎండలో మరింతగా శ్రమపడ్తూ ఇల్లు చేరి, అరుగుగది తలుపు గొళ్లెం తీసుకొని కుర్చీలో కూలబడ్డాడు. కొడుకు రాఘవ గదిలోకి వచ్చి, "కూరలు తీసుకొచ్చారా నాన్నగారూ?" అని అడిగాడు. పించను రాలేదని చెబ్తూ చక్రకేళీ ఆరటిపళ్లున్న సంచీ అందించాడు. రాఘవ పర్సుతీసి రెండువందలు తండ్రి కందించి, ”నాకు ఆఫీసుకి పోవడానికి ఇప్పటికే ఆలశ్యమైపోయింది. నేనిక మార్కెట్ కి వెళ్ళి కూరలు తెచ్చే అవకాశం లేదు. కూరలమ్మి వస్తూనే ఉంటుందిగా. ఏవో కొన్ని కూరలు, పచ్చిమిరపకాయలూ అవీకొని యింట్లోకి పంపించండి. పిల్లలివ్వాళ వాళ్ళ పిన్నమ్మ వచ్చిన వంకతో స్కూలికి పంగనామం పెట్టేశారు. నా తోడల్లుడితో కాస్త కాలక్షేపం చెయ్యాండి," అని అరటిపళ్ళ సంచీని బల్లమీదే ఉంచేసి హడావుడిగా ఆఫీసుకి వెళ్లిపోయాడు.

పరబ్రహ్మం అరటిపళ్ళసంచీ లోపలికి తీసుకువెళ్తూ నడవలో ఆగిపోయాడు. "పిన్నమ్మ మీకోసం తెచ్చిన బట్టల్ని, ఆటబొమ్మల్నీ తాతగారికి చూపించండి కానీ, అక్కణ్ణుంచి తెచ్చిన చాక్లెట్లనీ వాటినీ ఆయనకి చూపించకండి." సుభాషిణి మాటలు వినబడ్డాయి.

"అదేమిటే అక్కయ్యా అలా అంటావు?అంతదూరంనుంచి తీసుకొచ్చింది మీ అందరి కోసమే కదా?"కోడలి చెల్లి సుహాసిని మాటలు వినిపించాయి.

"పెడర్థాలు తియ్యకు. ఆయనకి ఇన్సులిన్ తీసుకొనే నెంబర్ ఒన్ చక్కెర వ్యాధి. ఎదురుగా స్వీట్ అనేది కనబడితే నిస్సంకోచంగా తీసుకుని తినేస్తారు. తర్వాత నరాలు సలిపేస్తున్నాయంటూ బాధపడ్తారు. అందుకనే ఆయన ఆహారసేవనం మీద నిఘా ఉంచక తప్పదు. లేకపోతే నీ బావగారు నామీద ఎగుర్తారు!"

పరబ్రహ్మం వెనకడుగు వేసి, తన గదిలోకి పోయి రెండు ఆరటిపళ్లు ఆత్తంనుంచి వేరుచేసి కిటికీలో దాచాడు. మిగిలిన పదింటినీ సంచీలో వేసి ఉంచాడు.

అంతలో కూరలమ్మి వచ్చింది. మూడు కూరలు కిలోడు చొప్పున కొని, పచ్చిమిరపకాయలూ, కరివేపాకూ, కొత్తిమీరా తీసుకొని అదే సంచీలో వేసి,ఆరో తరగతి చదువుతోన్న మనవడు చినబ్రహ్మాన్ని పిలిచి, సంచీ అందించి లోపల ఇమ్మన్నాడు. చినబ్రహ్మం లాగు జేబులోంచి ఒక పెద్ద చాక్లెట్ తీసి తాతగారికిచ్చి, సంచీతో లోపలికి తుర్రుమన్నాడు. 'శతాయుష్మాన్భవ' అని పరబ్రహ్మం మనవడు చినబ్రహ్మాన్ని మనసులోనే దీవించాడు.

****

# శ్రీసీతారాముల కళ్యాణము చూతుమురారండీ!!



కొత్త రామానందం

మన పురాణాలలో ఇతిహాసాలలో ముప్పయి మూడు కోట్ల దేవతల ప్రస్తావన ఉన్నా, హిందువులకు అత్యంత అభిమాన పాత్రమైన ఆరాధ్య దైవం మాత్రం శ్రీరాముడు. రాముడినే ఈ దేశవాసులు అభిమానించి, ఆరాధించేది. ఆయనే మూర్తీ భవించిన ధర్మం (రామో విగ్రహవాన్ ధర్మః) కనుక ఇలా ధర్మమూర్తిగా ప్రస్తుతి నందుకున్న రాముడొక్కడే. రామునికి సాటి వచ్చే దేవుడు మరొకడు లేడని మధుపుటేనుగునెక్కి బ్రహ్మాండమంతా ప్రతిధ్వనించేలా భేరి మోగించి, మరీ ప్రకటిస్తానంటాడు రామదాసు. ఇహానికి పరానికి కూడా అవసరమైన ఎన్నో విలువలు, విశేషాలు ఒకే చోట రాశిగా పోయగా అవతరించిన వాడే రాముడు. కష్టాలను కన్నీళ్లనూ కూడా ప్రేమించగలగడం జ్ఞాని లక్షణం. రాముడు అటువంటి జ్ఞాని. ఆయన అవతార పురుషుడు. భారతీయ సంస్కృతిపై ఆయన ముద్ర అడుగడుగునా ప్రస్ఫుటమవుతుంటుంది.

ఎప్పుడు ధర్మానికి హాని, అధర్మానికి వృద్ధి సంభవిస్తుందో, అప్పుడు స్వయంభువైన సర్వేశ్వరుడు తనకు తానే సృష్టించుకుని అవతరిస్తున్నాడు. రామాయణ కాలంలో ఈ జగత్తంతా రావణాదులచే పీడిరపబడుతుండటంతో కండగండ్ల పాలైన బ్రహ్మాది దేవతలు శ్రీమన్నారాయణునికి తమ కష్టాలను విన్నవించుకోగా, భక్తవత్సలుడైన ఆ స్వామి దేవతల ప్రార్థనలను ఆలకించి దశరాత్మజునిగా ధరణిపై అవతరించి, దుష్ట రాక్షసులను సంహరించి, పీడుతులైన సకల లోకవాసులను రక్షించాడు.

ఆయన జీవితమే ఒక ఓ ఆదర్శ గ్రంథం. కర్తవ్య పాలనకు ఆయన జీవితమొక దర్పణం. మర్యాద పురుషోత్తమునిగా, సకల గుణ సంపన్నునిగా, ఈ భూలోకంలో అడుగుపెట్టి కొడుకు అంటే ఇలా ఉండాలి, విద్యార్థి అంటే ఇలా ఉండాలి, భర్త అంటే ఇలా ఉండాలి, తండ్రి అంటే ఇలా ఉండాలి అంటూ మన ముందు అతి సామాన్యమైన జీవితాన్ని గడిపి చూపించాడు. ధర్మం కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేయగలగడమే శ్రీరాముని గొప్పతనానికి నిదర్శనం. శత్రు భయంకరుడైన యోధుడు. ప్రజా రంజకంగా పాలన చేసిన యోధుడు. ఆర్త జనుల పట్ల అత్యంత దయామయుడు. మన రాముడు లోకాభిరామునిగా, ఇంద్రియాలను జయించినవానిగా, అనుగ్రహ ప్రదాయకునిగా కీర్తింపబడ్డాడు.

శ్రీరామచంద్రమూర్తి చైత్ర శుద్ధ నవమినాడు పునర్వసు నాలుగవ పాదాన కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పూట శ్రీ మహావిష్ణువు అవతారంగా దశరథ కౌసల్యాదేవి రాజ దంపతులకు జన్మించాడు. విష్ణువు ధరించిన పది అవతారాలలో మూడు అవతారాలు, చైత్రమాసంలోనే ప్రదుద్భవించినట్లు తెలుస్తుంది. మత్స్య, వరాహ, శ్రీరామ అవతార జయంతులు చైత్రమాసంలోనే వస్తుంటాయి. దశావతారాలలో శ్రీరామావతారం ఏడవది. 'రామ' అనే శబ్దమే ఒక మహామంత్రం. 'ఓం నమో నారాయణాయ' అనే అనే అష్టాక్షరీ మంత్రంలోని ఐదవ అక్షరం 'రా' పంచాక్షరి మంత్రం 'నమఃశ్శివాయ' లోని రెండవ అక్షరం 'మ' ఒకటిచోట చేరిస్తే రామ శబ్ధం ఉద్భవిస్తుంది. ఆ ఉచ్చారణతో కేశవులిరువురి అనుగ్రహం ఒకేసారి సంభోదించే భాగ్యం కలుగుతుంది. అలాగే రామనామంలోని 'ర' అనే అక్షరం భక్తులను సంసార

సాగరం నుంచి రక్షిస్తుందనీ, రా (రGఆ) లోని ఆకారం అత్యంత సౌఖ్యాన్ని అందిస్తుంది. 'మ' అనే అక్షరం భక్తుల మనోరథాలను తీర్చుతుందనీ మహర్షులు చెబుతారు. 'రా' అని అన్నప్పుడు నోరు తెరుచుకుని పాపాలన్నీ బయటకు పోతాయట. 'మ' అన్నప్పుడు నోటికి మూతపడి పాపాలు ప్రవేశించలేవట.

సంస్కృతంలో సంఖ్యాశాస్త్రాలన్నీ 'కతపయాది' అంటారు. దీని ప్రకారం సంస్కృతంలోని ఒక్కొక్క అక్షరానికి ఒక్కొక్క విలువ ఇచ్చారు. 'రామ' నామంలోని 'రా' అక్షరం విలువ`2, 'మ' అనే అక్షరం విలువ`5. ఒకసారి 'రామ' అని ఉచ్చరిస్తే పదిసార్లు (2I5R10) ఉచ్చరించినట్లు అవుతుంది. మూడుసార్లు ఉచ్చరిస్తే (10 I10I10) వెయ్యి సార్లు ఉచ్చరించినట్లు అవుతుంది అని కూడా పెద్దల వివరణ. అంటే శ్రీమహావిష్ణువు సహస్రనామాలను జపించిన ఫలితం కలుగుతుందని అంటారు.

శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే

ఇతి తారక మంత్రం. సదాశివుడు ధ్యానమగ్నుడై జపించే మంత్రం. ఈ తారక మంత్రాన్ని జపించిన వారందరూ తరించి శివ సాయుజ్యం పొందుతారు.

పరస్పర విరుద్ధ స్వభావం కల గురువులను సేవించి, వారి అనుగ్రహం పొందిన ఘనత రాముడిదే. రాముడికి విద్యాబుద్ధులు గరపటం కోసమే బ్రహ్మర్షి అయినా, అయోధ్యా రాజులకి పురోహితులుగా అంగీకరించి ఎంతోకాలం వేచి ఉన్న పరమ శాంతమూర్తి, వశిష్ఠ మహర్షితో ఎలా భక్తిశ్రద్ధలతో మెలిగాడో, అత్యంత కోప ధారి, తామసమూర్తి అయిన విశ్వామిత్రుని ఎడల కూడా అలాగే మెలిగి కళ్యాణమూర్తి అయ్యాడు రాముడు. మునుల ఆశ్రమాలలో జరిగే యజ్ఞ యాగాదులకు నిత్యం ఆటంకాలను కలిగిస్తున్న రాక్షసులను సంహరించడానికి, తండ్రి దశరథుని అనుమతితో సోదరుడు లక్ష్మణునితో బయలుదేరిన శ్రీరాముడు విశ్వామిత్రుని అనుసరిస్తూ ఆయనకు శుశ్రూషలు అందించి, బల, అతిబల అనేక మంత్ర విద్యలు నేర్చాడు. అనేక అస్త్ర శస్త్రాలు పొందాడు. విశ్వామిత్రుడు జనకుడి ఆహ్వానంపై రామలక్ష్మణులను తోడు తీసుకుని విదేహ రాజ్యం చేరి సీతా స్వయంవరాన్ని తిలకించ వచ్చాడు. సీతను పరిణయమాడ దలచినవారు శివధనస్సును ఎక్కిపెట్టిన రాకుమారులలో శక్తివంతునికే అర్హత ఉంటుందని సభలో ప్రకటించారు.

శివధనస్సును శివుడు దేవతలకు ఇచ్చాడు. ఆ ధనస్సును దేవతలు జనకమహారాజు పూర్వీకులైన దేవరతునకు బహుమానంగా ఇచ్చారు. అప్పటినుండి ఆ శివధనస్సు జనకుని ఇంట్లోనే ఉంది. ఆ ధనస్సు చాలా బరువుగా ఉంటుంది. ఎనిమిది చక్రాలున్న ఇనప భోషాణంలో ఉన్న శివధనస్సును ఎంతో ప్రయాసతో వందలాది సిపాయిలు రాజ దర్బార్‌కు చేర్చారు. చాలామంది రాజులు, చివరకు రావణుడు కూడా ధనస్సును ఎక్కు పెట్టలేకపోయారు. విశ్వామిత్రుని అభిమతంతో శ్రీరాముడు గురువు ఆనతి తీసుకొని శివ ధనుర్భంగానికి పూనుకున్నాడు. శ్రీరామ చంద్రమూర్తి అత్యంత మహిమాన్విత వింటి నడుమ చేత్తో పట్టుకొని అవలీలగా లేవనేత్తాడు. వింటకి అల్లేత్రాడును అలవోకగా ఎక్కించేస్తుండగా ఆ శివధనస్సు పిడుగుపడినంత శబ్దం చేస్తూ పెళ్ళున విరిగి పోయింది. ఆ దృశ్యాన్ని చూసిన జనకమహారాజు సంతోష భరితుడై విశ్వామిత్రునితో శ్రీరామునికి తన ముద్దుల కూతురు సీతనిచ్చి వివాహం చేస్తానని చెప్పగా శ్రీరాముడు తన తండ్రి అంగీకారం లేనిదే సీతను భార్యగా స్వీకరించనన్నాడు. ఇక్కడ జరిగిన సంగతులను దశరథునికి చెప్పి ఆయన అనుమతి కోసం తన మంత్రులను అయోధ్య నగరానికి పంపిస్తానని చెప్పాడు. అనంతరం జనకుని మంత్రులు అయోధ్యకు చేరుకుని దశరథునికి స్వయంవరం విషయాన్ని చెప్పారు. వారి మాటలను విన్న దశరథుడు వెంటనే తన పరి-

వారంతో, చతురంగబలాలతో మిథుల నగరానికి చేరుకున్నాడు. పరస్పరం పరిచయాలయ్యాక ఒకరి వంశం గురించి మరొకరు చెప్పుకుని వివాహ ప్రయత్నాలు మొదలుపెట్టారు. దశరథుని నలుగురు కొడుకులకు, జనకుని నలుగురు కూతుళ్ళను ఇచ్చి పెండ్లి చేయాలని నిశ్చయించడమైనది. వశిష్ఠ, విశ్వామిత్ర. శతానందుల ఆధ్వర్యములో వైదిక మంత్రాల మధ్య జనక మహారాజు తన ముద్దుల కూతురు సీతను రాముని చేతిలో ఉంచి కన్యాదానం చేశాడు. అనంతరం లక్ష్మణునికి ఊర్మిళ తోను, భరతునికి మాండవితోను, శత్రుఘ్నునికి శ్రుతకీర్తితోనూ కళ్యాణం జరిపించాడు. 'శ్రీరామ కర్ణామృతం' గ్రంథంలో సీతారాముల కళ్యాణంలో తలంబ్రాలు పోసుకునే ఘట్టాన్ని అత్యంత మనోహరంగా వర్ణింపబడిరది.

జానక్యా: కమలామలాంజలి పుటేయా: పద్మ రాగాయితాః

న్యసా: రాఘవ మస్తకే చ విలసత్ కుంద ప్రసూనాయితాః

స్రస్తా: శ్యామలాకాయ కాంతి కలితా: యా: ఇంద్రనీలయితా:

ముక్తా: తా: శుభదా: భవంతు భవతాం శ్రీరామ వైవాహికా:

పెళ్లికూతురిగా సీతామాత, శ్రీరాముడు తలమీద ముత్యాల తలంబ్రాలు పోస్తున్నదట. ఆ తలంబ్రాలు కమలాలవంటి నిర్మలమైన ఆమె దోసిలిలో ఉన్నంతసేపు ఎర్రని పద్మరాగమణుల్లా ప్రకాశించాయట. ఆమె ఆ ముత్యాలను రాఘవ మస్తకం మీద ఉంచినపుడు ఆయన నల్లని కేశజాలం మీద అవి మల్లె పూల లాగ డిప్పారాయట. ఆ తర్వాత ఆయన తల మీద నుంచి జారి, ఆ నీల మేఘశ్యాముని శరీరం మీద పడ్డప్పుడు అవి ఆయన శరీరకాంతితో కలిసి ఇంద్రనీలమణులలాగా భాసించాయట. అలాంటి శ్రీరామ కళ్యాణ సందర్భపు ముత్యాల తలంబ్రాలు (శ్రీరామ వైవాహికా:) మీకందరికీ శుభం కలగజేయుగాక (శుభదా, భవంతు భవతామ్) అని కవి ప్రార్ధన. ఈ శ్లోకాన్ని ప్రతి వారి వివాహ సమయంలో స్మరించే ఉత్తమ సంప్రదాయం నెలకొల్పబడిరది. అర్థం పూర్తిగా తెలిసినా తెలియకపోయినా ఈనాటికీ, ఈ సంప్రదాయం పాటిస్తున్నాం.

"జానక్యా: కమలామలాంజలి పుటేయా: పద్మరాగాయితా:" అన్న శ్లోకాన్ని ఎరగని ఆంధ్రులుండరు. ప్రతి పెళ్ళి శుభలేఖలన్నింటినీ దీంతో ప్రారంభించడం బాగా పాతుకుపోయిన తెలుగు సంప్రదాయం. తమ సంతానం సందర్భంలో ఆంధ్రులు ఆదర్శవంతులైన సీతారాములను ఈశ్లోకం ద్వారా మొదట స్మరించుకొని, శుభకార్యానికి శుభారంభం చేసుకుంటారు.

దేశమంతా పోటీలుపడి పెద్ద పెద్ద పందిళ్ళు వేసి వైభవంగా సీతారాముల కళ్యాణం జరుపుతారు. తెలంగాణలోని భద్రాద్రి (భద్రాచలం)లో ఏ రోజు సీతారామ కళ్యాణం చేస్తారో అదే రోజు పెద్ద పెద్ద పందిళ్ళు వేసి వైభవంగా ఈ కళ్యాణం దేశమంతా జరుపుకుంటారు. మన తెలుగు రాష్ట్రాల్లో ఒక సాంప్రదాయం ఉంది. సీతారాముల కళ్యాణం జరిగిన తరువాతే మన ఇళ్ళలలో వివాహాలు జరుపుకుంటారు.

జగదానందకారకుడు ` భద్రాద్రి రాముడు: పావన గౌతమీ తీరాన నెలకొన్న భద్రాద్రి పుణ్యక్షేత్రం నిర్మల 'శ్రీరామచంద్ర' నామస్మరణతో మార్మోగిపోతుంది. పౌరాణిక, చారిత్రక ప్రాశస్త్యం కలిగిన భద్రాద్రిలో అణువణువునా రామనామమే. భద్రాద్రి రాముని సన్నిధిలో గోదావరి నది పవిత్ర స్నానాలు ఎన్నో జన్మల పుణ్యఫలం. ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు భద్రాచలం. దట్టమైన అడవుల మధ్య ఈ ఊరుంది. ఊరి పక్కనే ప్రవహించే గోదావరిని చూసి "భద్రాద్రి రామయ్య పాదాలుకడుగంగ పరవళ్ళు తొక్కింది గోదావరి గంగ" భద్రగిరి అని కొండమీద శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ఉన్నందున ఈ ఊరికి ఆ పేరు వచ్చిందని చెబుతారు. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధ తీర్థ స్థలంగా పేరు తెచ్చుకున్న భద్రాద్రి ఎప్పుడూ భక్త జన సంతోషంతో కళకళలాడుతుంటుంది. రామరాజ్యం స్థాపించి నరోత్తముడైన శ్రీరాముడు భద్రాచలంలో సీతాలక్ష్మణ సమేతుడై చతుర్భుజుడిగా కొలువు తీరాడు. భద్రాద్రికి త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగాలతో ముడిపడి ము-

చ్చటైన ఐతిహ్యం ఉంది. త్రేతా యుగానికి చెందిన రాముడు, ద్వాపరయుగంలో ఇక్కడ కొలువయ్యాడు. కలియుగంలో పోకల దమ్మక్క ఇచ్చిన సమాచారంతో కంచర్ల గోపన్నగారు ఇక్కడ ఆలయం నిర్మించారు. భద్రాచల రాముడిని సేవించినవారు సకలపాప విముక్తులై తరిస్తారని బ్రహ్మపురాణం చెబుతుంది.

రాముడు భద్రాద్రిలో కొలువయ్యాక తొలి ఆరాధన దేవర్షి నారదుడు చేసినట్లు పురాణాలు చెబుతున్నాయి. 16వ శతాబ్దంలో పోకల దమ్మక్క సీతారాముల తాటాకు పందిరి వేసి తాటి పండు నైవేద్యంగా అందించేది. ఈమె ఇచ్చిన సమాచారంతో అప్పటి హసనాబాద్ (పాల్వంచ తహిసిల్దార్ కంచర్ల గోపన్న రామాలయాన్ని నిర్మించి రామదాసుగా కీర్తి గణించారు. కాలక్రమంలో రామాలయ నిర్మాణంలో ఎన్నో మార్పులు చేర్పులు వచ్చాయి. ప్రాంగణంలో ఎండావానల నుంచి దక్షిణగా పందిరి నిర్మించారు. అద్దాల మండపం పునరుద్ధంపబడిరది. ఈ ఆలయంలో దేవతల ఉత్సవాలు కాక దమ్మక్క ఉత్సవాన్ని కూడా ప్రారంభించడం ఓ విశేషం.

రామావతారంలో శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతుడై వనవాస సమయంలో ఈ ప్రాంతంలో సంచరించినట్టు స్థల పురాణం చెబుతుంది. కుసుమ కోమలి సీతమ్మ కాలినడకన తిరిగి అలసిపోయి ఉండగా పొగడ చెట్టు కింద విశాలమైన శిల కనిపిస్తుంది. ఆ రాతిపైన సీతారాములు సేద దీరుతారు. హంస తూలికాతత్వాన్ని మరిపించేంత సౌఖ్యాన్ని ప్రసాదించిందట ఆ శిల. దాంతో రామచంద్రుడు పరమానంద భరితుడై, 'ద్వాపరయుగంలో నీవు మేరు పర్వతరాజు కుమారుడువై నన్ను శిరస్సున ధరిస్తావు' అని ఆశీర్వదించాడు.

తర్వాత కాలంలో ఆ శిల భద్రుడిగా జన్మిస్తుంది. రావణ సంహారం తర్వాత రాముడు వైకుంఠానికి వెళ్లారు. ఆ తర్వాత భద్రుడు ఘోర తపస్సు చేయడంతో రాముడు నేరుగా వైకుంఠం నుండి వచ్చి ఇక్కడ కొలువు తీరుతాడు. భద్రుడు తపస్సు వల్ల వెలసినందున ఈ క్షేత్రానికి భద్రాచలమని పేరు. రామచంద్రుని ఆలయంలో నాలుగు దిక్కుల్లో నాలుగు గోపురాలు ఉన్నాయి. పడమర దిక్కున రాజగోపురం దర్శనమిస్తుంది. గర్భాలయం పైన రామదాసుకు గోదావరిలో లభించిన సుదర్శన చక్రం ప్రకాశిస్తు కనిపిస్తుంది. భద్రాచల ఆలయ ప్రాంగణంలో నగల ప్రదర్శనశాల, పరివార దేవతలు, విశాలమైన చిత్రకూట మండపం, రామదాసు నివశించిన ప్రదేశంలో జ్ఞాన మందిరం భక్తుల్ని తన్మయుల్ని చేస్తాయి.

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి కోవెలలో జరిగే ప్రతి ఉత్సవంలో విధిగా విశ్వక్షేన పూజ జరుగుతుంది. రోజూ జరిగే దర్బారు సేవ భద్రాచలం దేవస్థానంలో ప్రత్యేకం. మహారాజైన శ్రీరాముడికి దర్బారు నిర్వహించే విధానాన్ని తూము లక్ష్మీ నరసింహదాసు (ఆలయ అధికారి) ప్రవేశపెట్టారు. రోజూ వచ్చే ఆదాయ వివరాలను దర్బారులో రాములయ్యకు వివరిస్తారు.

ఇక్ష్వాకు కులదైవమైన శ్రీరంగనాథుడి ఆలయ ఉత్సవాలు, ఆచార సాంప్రదాయాలను ఇక్కడ అనుసరిస్తారు. భద్రాచలంలో ముక్కోటి ఏకాదశి వేళ వైకుంఠ ద్వార దర్శనం ప్రముఖమైనది. శ్రీరామ నవమికి ఇక్కడ జరిగే సీతారాముల కళ్యాణం జగత్కళ్యాణంగా బాసిల్లుతుంది. పంచరాత్రాగమ సిద్ధాంతం తెలిసిన ఆలయ కుటుంబాలను శ్రీరంగం నుంచి ఇక్కడికి తీసుకువచ్చారు. వంశపారంపర్యం లేనప్పటికీ ఆ వంశస్థులు ఇంకా ఇక్కడ ప్రధాన భూమిక పోషిస్తున్నారు.

సీతమ్మకు శ్రీరాముడు మూడు సూత్రాల మంగళ సూత్రం ఎన్నో వేదాంత రహస్యాలను చాటి చెబుతుంది. పితృవాత్సల్యంతో భక్త రామదాసు చేయించిన మంగళ పతకాన్ని కలిపి ధరింప చేయడం ఈ క్షేత్ర ఆచారం. ఇక్కడ తలంబ్రాలకు కావలసిన బియ్యాన్ని కొందరు మహిళా బృందాలు ధాన్యాన్ని స్వయంగా, నేర్పుగా బియ్యం మొన విరగకుండా వలచి బస్తాల కొలది తలంబ్రాల బియ్యాన్ని భక్తితో సమర్పించు-

కుంటారు. ఆలయ సంప్రదాయ ప్రకారం తలంబ్రాలలో గులాబ్ అనే రంగు కలుపుతారు. భద్రాద్రిలో జరిగే కళ్యాణానికి తెలంగాణా ప్రభుత్వము ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా దేవాదాయ శాఖ మంత్రి కాని స్వయంగా వచ్చి స్వామివారికి సమర్పిస్తారు. శ్రీరామచంద్రుని సీతమ్మవారిని ఎదురెదురుగా ఆశీనులను చేసి కళ్యాణం జరుపుతారు. లక్ష్మణస్వామి వారు తోడు పెళ్ళికొడుకుగా శ్రీరాముని పక్కగా ఆశీనులను చేస్తారు. వేసవి మండుటెండలో అభిజ్ఞ లగ్నంలో జరిగే ఈ కళ్యాణ వేడుక అనగా సీతారాముల కల్యాణాన్ని తిలకించుటకు ప్రతి ఏటా లక్షన్నర భక్తులు చూస్తారు. కళ్యాణానంతరం అందరికి కళ్యాణ అక్షింతలు ఆలయ అధికారులు అందజేస్తారు. భద్రాద్రి రాముని సన్నిధిలో అంగరంగ వైభోగంగా నిర్వహింపబడిన కళ్యాణ వేడుకను తిలకించడం ఎన్నోజన్మల పుణ్యఫలంగా భావిస్తారు. కళ్యాణాన్ని తిలకించే వారందరికి అంతా శుభమే కలుగుతుందని పండితులు అంటారు.

కళ్యాణంలాగే మర్నాడు జరిగే రామ పట్టాభిషేకానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర మంత్రుల మొదలైన అధికారులు పట్టాభిషేక కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రతి 60ఏళ్ళకు రాజును పట్టాభిషేకం చేయాలన్నది పండితుల భావన. 1927లో ఆ తర్వాత 1987లో ఈ తరహా పట్టాభిషేకం జరిగింది. 2047లో మళ్లీ జరగనుంది. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగేది పుష్కర పట్టాభిషేకం.2011 సంవత్సరం తర్వాత మళ్లీ 2023లో ఇది జరగాల్సి ఉంది.

చైత్ర శుద్ధ నవమి అత్యంత పవిత్రమైన పర్వదినం. ఎందుకంటే ఈ రోజునే శ్రీ రామచంద్ర మూర్తి దశరథుని కుమారునిగా కౌసల్య గర్భాన జన్మించాడు. ఈ రోజునే శ్రీరాముని కళ్యాణం జరిగింది. రావణ వధానంతరం శ్రీరాముడు సీతా సమేతంగా అయోధ్యకు వచ్చింది ఈ రోజే. శ్రీరామనవమినాడు రామ మంత్రోపాసకులు అనివార్యంగా ఉపవాసముండవలెను. నవమి ముందు రోజు (అష్టమి) రాత్రిపూట భోజనం చేయకుండా ఒంటిపూట భోజనం చేసి తర్వాత నవమినాడు శ్రీరామచంద్రుని ఆరాధించుకొని షోడశోపచార పూజ చేయాలి. తులసీదళాలతో శ్రీరామచంద్రుని, మారేడు దళాలతో సీతాదేవిని, తమలపాకులతో ఆంజనేయుని పూజించాలి. రామ భజనతో జాగరణ చేసి మరుసటి రోజు ఉదయాన్నే రామునికి పునః పూజ చేస్తే శ్రీరామనవమి పూర్తిగా ఆచరించినట్లు అవుతుంది.

ఏ మాట రాయాలన్నా ముందుగా శ్రీరామ వ్రాసి మొదలుపెట్టడం మనకు అలవాటు. విద్యాంధారులు అంతగా లేని పాటక జనం సైతం పది ఇళ్ళు కూడా లేని చిన్న చిన్న పల్లెల్లో కూడా రామ భజన మందిరాలను ఏర్పాటు చేసుకొని పాటలతో, పద్యాలతో, భజనలతో రాముణ్ణి కీర్తిస్తూ ఉంటారు. శ్రీరామ వాక్యం అంటే అందరకి శిరోధార్యమనే అర్థంలో స్థిరపడి పోయింది. శ్రీరాముడు మా తండ్రి, సీతమ్మ మాయమ్మ, భరతాదులు నా సోదరులంటూ మన త్యాగయ్య మనల్నిందరినీ కూడా శ్రీరామ కుటుంబంలో సభ్యులుగా చేశాడు. ఆంధ్రులంతా శ్రీరాముని భద్రాద్రి రామునిగా తలంచి పూజించడం ఆనవాయి. సీతారామ లక్ష్మణులు నడయాడిన పుణ్య ప్రదేశం భద్రాద్రి కి చేరువలో ఉన్నది పర్ణశాల. సీతారాముల లక్ష్మణులు పర్ణశాలలో కొద్ది నెలలు వనవాసము చేశారు. ఆయన ఆంధ్రులకు ఆరాధ్య దైవం.

''సర్వం శ్రీరామచంద్ర చరణార విందార్పణమస్తు॥''

# చార్ ధామ్ యాత్ర

తాజ్ మహల్ చూసిన తరువాత అందరికీ మధుర లో శ్రీ కృష్ణ జన్మ స్థలం చూడాలని అనుకున్నాము . అయితే అప్పటి కే రాత్రి 8 కావస్తోంది. మందిరం మూసివేస్తారని డ్రైవర్, దారి మధ్యలో దారి కోసం అడుగుతుంటే, ప్రతీ వారు గుడి మూసేస్తారనే చెప్పా రు. కానీ మా అదృష్టం బాగుండి గుడి తలుపులు తెరిచే ఉండడంతో ఒక గంట సేపు భగవత్ దర్శనంలో లీనమయ్యాము. మా ఆనందానికి అవధులు లేవు. ఆ తరువాత ఢిల్లీ చేరుకున్నా ము .

చార్ ధామ్ యాత్ర. 15-05-16 ఉదయం 8 గంటలనుండి మా చార్ ధామ్ యాత్ర ఢిల్లీ నుండి మొదలయ్యింది. అందరం మా లగేజ్ అంతా ఇన్నోవాలో వెనుకనే సర్దుకుని బయలుదేరాము. ఢిల్లీ నుండి హరిద్వా ర్ సుమారు 5 గంటల ప్రయాణం. "హోటల్ బ్రింజాల్" లో మా బస. సామాన్లు అక్కడ పెట్టి, గంగమ్మ ఒడిలో స్నానం చేసి, 7 గంటలకు హారతి చూశాం. స్నానాల ఘాట్లు పెంచా

8 సామాజిక విలువల మాసపత్రిక సెపటెంబర్ 2016

రు. ఇప్పుడు చాలా మంది స్నానాలు చేయడానికి వీలుగా ఉంది. అక్కడ హోటల్ తీసుకున్నాం . 16-5-16 ఉదయం బయలుదేరి హృషీకేస్ వెళ్ళాలి ట్రావెల్స్ ప్రకారం.కానీ మేం కొద్దిగా మార్పు చేశాము.. మానసాదేవి టెంపల్ మా ప్రోగ్రాములో లేదు కానీ మానసాదేవిని చూడాలనిపించి, అమ్మవారి దర్శనం చేసుకుని, అక్కడ మొక్కు ఉండడంతో, పెద్ద పిల్ల పేరే కాక,మిగిలిన ఇద్దరు పిల్లల పేర కూడా డొనేష న్ రాయించి, తరువాత హరిద్వా ర్ నుండి బయలుదేరాము. చార్ ధామ్ యాత్ర మధ్యలో RTO లో రిజిస్ట్రే న్ చేయాలని డ్రైవర్ చెప్పా డు. అది కాస్తా మూడు గంటలు పట్టింది. అదే సమయంలో మా ప్రయాణీకులందరూ పంజీకరణ చేసుకోవాలని, ఆధార్ కార్డు ద్వారా ఇండస్ట్రియల్ కార్డు తీసుకోవాలన్నారు. ఆ కార్డు ఉతరాఖండ్ ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే సదుపాయం కల్పించింది. ఈ తతంగంలో బాగా ఆలస్యమవడం వలన హృషీకేశ్ స్కి ప్ చేసి, మేం బార్కోట్ బయలు దేరాం. అక్కడనుండి 216 km (7 hours) ప్రయాణం. అందుకని హృషీకేశ్ స్కి ప్ చేసి, బార్కోడ్ వెళ్ళాము. అక్కడ రాత్రి హోటల్ లో స్టే చేసాము. ఇప్పటి వరకూ అన్ని చోట్లా హోటల్ రూములు బానే ఉన్నాయి. 17-5-16 ఉదయం మరల ఇన్నోవాలో బయలు దేరి హనుమాన్ చెట్టి అనే ప్లేసుకి వెళ్లి, అక్కడ నుండి యమునోత్రి వెళ్ళాలి. అక్కడ నుండి 5ఫీట్ walk వే ఉంది. పైకి నడుచుకుంటూ గాని, పోనీ పైన కానీ (అంటే అక్కడి వారు కేన్ తో చేసిన కుర్చీలో కూర్చోపెట్టి, వీపుపై మోసుకుంటూ, పైకి 6km మోసుకుంటూ పైకి ఎక్కుతారు.) అలాగే గుబ్ అం మీద కానీ, డోలిలో కానీ (అంటే చెక్కలతో పల్లకీలాగా తయారుచేసి, అందులో ఒకరిని కూర్చో పెట్టి, నలుగురు మోస్తారు. వీటి ధరలు ఇలా ఉన్నాయి.

డోలీ ------ RS 2600 / -

గుర్రం ----- RS 800 / -

బెల్లి ------ RS 1200 / -

ఇక్కడ యాత్రీకులు ఎక్కువ అవడం వలన అక్కడ మధ్యవర్తులు, అక్కడి లోకల్ రెవెన్యూ అధికారులు కలిసి కుమ్మక్కై వారి ఇష్టా నుసారం రేట్లు డిమాండ్ మొదలు పెట్టారు. డోలీకి Rs. 5000 నుండి 10,000 వరకు, పోనికి Rs. 1200 నుండి 2000 వరకు, గుబ్బా నికి 2000

(42 వ పేజీ చూడండి)

# హితోక్తులు

ఎడపక క్రతువులు తపములు
నడువుల వాసంబు తీర్థయాత్రల చేయన్
ఒడయని గనగొన జలడు
కడువిదిగురుని నిష్టపరుడు వేమా !

భావం: ఎడతెగకుండా క్రతువులు, తపములు చేసినా, అరణ్యావాసం చేసినా, తీర్థయాత్రలు చేసినా ముక్తిని పొందలేము. గురువు చెప్పిన నియమ నిష్టలను ఆచరిస్తే ముక్తి లభించును.
````````

అపరితోషా ద్విదుషాం
న సాదు మన్యే ప్రయోగ విజ్ఞానమ్
బలవదపి శిక్షితానామ్
ఆత్మ న్య ప్రత్యయం చేతః

భావం: పండితులైన వారు మెచ్చినపుడే మన విద్య కుశలమని భావించవచ్చు. ఎంత శిక్షణ పొందిన వారికి కూడా పండితుల మెప్పు లభించినప్పుడే ఆత్మవిశ్వాసం కలుగుతుంది.

తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష, దయచుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దు:ఖమె నరకమండ్రు, తథ్యము

భావం: మనిషికి కోపమే శత్రువు, తన శాంతమే తనకు రక్షగా, తన దయ చుట్టంబుగా, తన సంతోషమే స్వర్గముగా ఉంటాయి. దు:ఖమును దరిచేరనీయకూడదు.
````````

# తెలంగాణా మాండలికానికి పెద్దపీట వేసిన వరిష్టరచయిత్రి డా. ముదిగంటి సుజాతారెడ్డి



తుమ్మూరి రాంమోహనరావు




తాను పుట్టింది భూస్వామ్య కుటుంబం లోనే అయినా, తన రచనల్లో సామాన్యజనానీకానికి చెందిన జీవిత చిత్రణలను వారిభాషలో రచించిన మలి తరం రచయిత్రి డా. ముదిగంటి సుజాతారెడ్డి. కథలు , నవలలు, సాహిత్యవ్యాసాలు రాయడమే గాక తొలితరంతెలుగుకథల సంపుటి వంటి పుస్తకాలకు సంపాద కత్వం వహించిన నిత్యసాహిత్యోపాసకురాలు శ్రీమతి సుజాతారెడ్డిగారు. కందుకూరి మొదలుకుని ఎందరోతెలుగు సాహిత్య చరిత్రలు రాసినవారున్నా , మహిళగా సాహిత్య చరిత్ర రాసిన ఘనత వీరికి దక్కుతుంది. మరో విశేషమేమంటే సుజాతారెడ్డిగారి భర్త ప్రొఫెసర్ ముదిగంటిగోపాలరెడ్డి గారితో కలిసి సంస్కృత సాహిత్య చరిత్ర రాయడం జరిగింది. ఇటీవలే తెలంగాణ తెలుగు సాహిత్య చరిత్ర కూడా రాస్తే దానిని తెలంగాణ సారస్వత పరిషత్తువారు ప్రచురించడం జరిగింది. సుజాతారెడ్డి గారు ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండితెలుగు ప్రబంధాలలో అగ్రగణ్య మైన

మనుచరిత్ర,వసుచరిత్రల తుల నాత్మక అధ్యయనంచేసి డాక్టరే- టు పట్టా తీసుకున్నారు.

ఒక నిశ్శబ్ద విప్లవంగా సాగిన వీరి సాహితీ ప్రస్థానం విశిష్టమైనది, విచిత్రమైనది , విలక్షణమైనది. ఈ మాటలు అనడానికి కారణం అటు సంస్కృత సాహిత్య చరిత్ర- నుపరామ ర్శిస్తూ, ఇటు తెలుగు ప్రబంధ వాఙ్మయా న్ని వింగడి- స్తూ,మరొకవైపు తాను పుట్టిపెరి- గిన వాతావరణం, మనుష్యులు, మనస్తత్వాలు, స్త్రీలపై పురుషాధి- క్యపు ఒత్తిడి వంటి అనేక విష- యాలను తమ కథావస్తువులు- గా గైకొని తెలంగాణా మాండలిక భాషలో కథలూ నవలలూ రాయడం.

వీరి వైయక్తిక జీవనాన్ని ఎప్పటిక ప్పుడు తనరీతిలో తన- కనుగుణంగా మలచుకొనిదాని- నుండే సాహిత్య సృష్టి చేయడం ముదిగంటి సుజాతా రెడ్డిగారి ప్రత్యేకత.తెలంగాణనేపథ్యం, తెలంగాణ భాష, స్త్రీల స్వేచ్ఛ, చై- తన్యం,పితృస్వామ్య దురహంకార ధిక్కారం, ఇవీఆమె ఎన్నుకున్న విషయాలు. ఆమెది నేలవిడు- వని సాము. తాము చూసిందే రాసారు.తమకు తెలిసిందే వి- వరించారు.వీరి రచనా ప్రస్థా-




నంప్రముఖంగా పరిశోధన, కథ, నవల, సాహిత్య చరిత్ర, సాహిత్య వ్యాసాలు మరియు యాత్రాక- థనాలుగా చెప్పవచ్చు. అయితే సాహిత్య విమర్శలో వీరి కృషి గణనీయమైనది. వీరి1.మను -వసు చరిత్రల తులనాత్మక అధ్యయనం, 2.శ్రీనాథుని కవితా సౌంద ర్యం, 3.తెలుగు నవలా- నుశీలనం,4.వేమన - నాథ సం- ప్రదాయం,5.రసచర్చ -ఆధుని- కత,6.అద్యతన దృష్టి,గమనిస్తే వైవిధ్యం కన్పిస్తూంది.

అలాగే వీరు రాసిన మూడు నవలలు 1.మలుపు తిరిగిన రథ- చక్రాలు,2.సంకెళ్లు తెగాయి,3. ఆకాశంలో విభజన రేఖల్లేవుస్త్రీ- చైతన్యానికి సంబంధించిన వని శీర్షికలే చెబుతున్నాయి.

ఇక కథల విషయానికి వస్తే; వీరు రాసిన కథలను ఐదు సంపు- టాలుగా వెలువ రించారు. అవి 1.విసుర్రాయి, 2,మింగుతున్న- పట్నం,3.వ్యాపారమృగం,4.మరో మార్క్స్ పుట్టాలె, 5.నిత్యకల్లోలం- .ఈ శీర్షికలు కూడా సమకాలీన సమాజం మీద రచయిత్రి దృక్ప- థాన్ని చెప్పక చెబుతు న్నాయి. విసుర్రాయి అనగానే రెండు బలమైన ఒత్తిడిలో మధ్య నలగ-

టంసూచించ డమే గాక గ్రామీణ నేపథ్యానికి కూడా వర్తిస్తుంది. అలాగే మిగతావి కూడాప్రపంచీ-కరణ నేపథ్యంలో జరుగుతు న్న మోసాలు దానిని అరికట్టాలంటే మళ్లీ మార్క్సుట్టాలె అనే రచ-యిత్రి వామప క్షీయ దృక్పథం కూడా తెలియవస్తున్నది

ముదిగంటి సుజాతారెడ్డి గారి రచనల్లో మరో కోణం సాహిత్య చరిత్రలు. అవి ఒకటి కాదురెండు కాదు ఏకంగా నాలుగు. ముందు ఆంధ్రుల సంస్కృతి-సాహిత్య చరిత్ర రాసారు. అది ప్రస్తుతం బి.ఏ. తెలుగు విద్యార్థులకు పా-ఠ్యపుస్తకంగా ఉంది. ఇవే రాక వీరి రచనలుకొన్ని ఇంటర్మీడియేట్ కు పాఠ్యాంశాలుగా ఉన్నాయి. రెండవది చారిత్రక సామాజికనే-పథ్యంలో తెలుగు సాహిత్య చరిత్ర. మూడవది సంస్కృత చరిత్ర భరిత గోపాలరెడ్డిగారితో కలిసి రాసింది. దంపతులిద్దరు కొంతకాలం జర్మనీలో ఉన్నప్పుడు రాసింది. ముఖ్యంగా ఇక్కడ చెప్పవలసిన విషయం ఒకటి ఉంది. సుజాతా రెడ్డిగారికిచిన్నతనంలోనే కరీం-నగర్ జిల్లా పొత్కపల్లికి చెందిన ముదిగంటి గోపాల రెడ్డి గారితో-వివాహం జరిగింది. గోపాల్ రెడ్డి తండ్రి కొండల్ రెడ్డి ఆర్యసమా-



జ్ పట్ల ఆకర్షితులై తానుసం-స్కృతం నేర్చుకోవడమే గాక తన కుమారులు , గోపాల్ రెడ్డి , జగ-న్నాథ రెడ్డిలకుసంస్కృతం , వేద విద్య నేర్పించారు. అన్నదమ్ము-లిద్దరు హరిద్వార్ లోని గురుకుల్ లో విద్యనభ్యసించారు.

అలా గోపాలరెడ్డిగారు సం-స్కృతమే గాక 14 భాషల్లో ని-ష్ణాతులు. వారు ఉస్మానియా యూనివర్సిటీలో సంస్కృత ఆచా-ర్యులుగాపనిచేసారు. ఆయనకు జర్మనీ భాషమీద పట్టు ఎక్కువగా ఉన్నందున ఎం.ఏ స్కాలర్ షిప్రా-వడంతో జర్మనీ వెళ్లారు. అక్కడే టుబింగన్ విశ్వవిద్యాలయం-లో కొంత కాలం పాటుహిందీ సంస్కృతం నేర్పడానికి ప్రొఫెసర్ గా చేరారు.అదే యూనివర్సిటీ గ్రంథాలయంలో ఓరియంటల్ శాఖలో సుజాతా రెడ్డిగారు


పని చేస్తూ అనేక సంస్కృత గ్రం-థాలను పరిశీలించే అవకాశం దొ-రకడంతో ఇద్దరూ కలిసిసంస్కృత సాహిత్య చరిత్రను తెలుగు వారికి అపూర్వ కానుకగా అందించారు. ఇకనాలుగవది ఇటీవల రాసిన తెలంగాణా సాహిత్య చరిత్ర. పై

పుస్తకాలన్నీ అనేకసార్లుపునర్ము-ద్రణ అయినాయంటేనే వాటి ప్రా-శస్త్యం ఏమిటో తెలుస్తున్నది.

యాత్రా కథనాలలో భాగంగా ఈజిప్టు యాత్రాకథనాన్ని ' నైలు నదీ నాగరిత' పేరుతోమరియు చైనా యాత్రను 'అద్భుత చైనా-యాత్ర' పేరుతో ప్రచురించారు. ఇవిగాక 'ముద్దెర' శీర్షికతో వ్యాస సంకలనం, ముసురు పేరిట ఆత్మకథను వెలువరించారుసు-జాతారెడ్డిగారు.

అట్లాగే తెలంగాణా తొలితరం కథలు, తొలినాటికథలు, వట్టికోట ఆళ్వారు స్వామి కథలసంపుటి జైలు లోపల, నూరేండ్లా తెలుగు కథలు అనే పుస్తకాలకు సంపాద కత్వంవహించారు.వీరి రచనలు కొన్ని ఇంగ్లీషులోకి అనువదించ-బడ్డాయి.

ముదిగంటి సుజాతా రెడ్డి-గారు నల్గొండ జిల్లా ఆకారం గ్రామంలో 1947లోజన్మించారు. .ఇది పూర్వం అర్కపురం పేరుతో పిలువ బడిన చారిత్రక ప్రసి-ద్ధి గాంచినగ్రామం.భూస్వామ్య కుటుంబా నికి చెందిన వారు కావడంతో వీరి బంగళా కోటలో ఉండేది. రజాకార్ల ఉద్యమాల కారణంగా కుటుంబం కొంత కాలం అద్దంకిలో తలదాచు-కోవలసినపరిస్థితి ఏర్పడింది.




మిలిటరీ యాక్షన్ జరిగి నైజాం ప్రాంతం భారత్ లో విలీనమైన-తరువాత తిరిగి వచ్చి నల్గొండ-లో స్థిరపడ్డారు. సుజాతారెడ్డిగారి పాఠశాలవిద్య హైస్కూల్లో ,బి.ఏ-.సెకండియర్ వరకు నాగార్జున కళాశాల,నల్గొండలో , బి.ఏ. ఫైనల్ యియర్హైదరాబాదు కోఠి మహిళాకళాశాలలో జరిగింది. తరువాత ఓ.యూలో ఎం.ఏ.,పి. హెచ్డీచేసారు. భర్త గోపాల్ రెడ్డి గారితో కొన్నాళ్లు జర్మనీలో ఉండి వచ్చిన తర్వాత రెడ్డి కాలేజీలో30 సంవత్సరాలు అధ్యాప కురాలిగా పనిచేసారు.

ఇంతటి విదుషీమణికి సత్కా-రాలకేం కొదువ. తెలుగు విశ్వ విద్యాలయం వీరిని ఉత్తమరచ-యిత్రి ఉత్తమ గ్రంథ పురస్కా-రం మరియు ఉత్తమ రచయిత్రి పురస్కారాలతో సత్కరించింది. వీరి విసుర్రాయి కథల సంపుటికి జ్యేష్ట లిటరరీ అవార్డు, విఐశాల సాహితీపురస్కారం లభించాయా. వ్యాపార మృగం కథల సంపుటికి రంగినేని అవార్డులభించింది. కథా రచయిత్రిగా చాసోసాహి-తీ స్ఫూర్తి పురస్కారం పొందిన సుజాతారెడ్డిగారు జి.వి.యస్. సాహితీ పురస్కారం,సుశీలా నారాయణ రెడ్డి సాహితీ పురస్కా-రం, సురవరంప్రతాపరెడ్డి సాహితీ పురస్కారం పొందారు. రాష్ట్ర ప్ర-భుత్వ ఉత్తమ అధ్యాపకురాలిగా కూడా సత్కరించబడ్డారు.ఇంకా-ఇలాంటివి ఎన్నో తనకు పరిచ-యమున్న గ్రామీణ వాతావరణం, గ్రామీణ స్త్రీల సమస్యల నేపథ్యం-గా , వ్యాపారీకరణ వల్ల జీవితాల్లో ఏర్పడిన సంక్షోభాలు, ఎన్నారా సమస్యలు, సెజ్ లు ఇలాఅనేక అంశాలతో అనేక కథలు రాసి-,అపూర్వమైన సాహిత్య చరిత్రలు రాసి ముఖ్యంగాతెలంగాణ మట్టి వాసనను తన రచనల ద్వారా లోకానికి చాటి చెప్పిన విదుషీ-మణిసుజాతా రెడ్డిగారు.

వారిని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అభినం-దిస్తూమరిన్ని అమూల్యామైన రచనలు వారి కలం నుండి జాలు వారాలని ఆశిస్తున్నాను..

# ఓ... వసంతమా!

చివటం సుబ్బారావు

వసంతకాలం లో......
కొత్త చివుళ్ళతో దర్శనమిస్తుంది పునర్జన్మలా!
ప్రతి చిగురూ ఎదగాలని చూస్తుంది
ఎదిగిన ప్రతి ఆకూ ఒదిగి
ఒదిగి ఉంటుంది
కొత్త కొత్త చిగుళ్ళతో  పై పైకి పాకే పలురకాల లతలు
పెన వేసుకుని సాగుతాయి
బంధాలు బలపడాలనికాలచక్రం లో మనిషిలా!...
చెట్టుకీ...ఆకుకీ మద్య జరిగే కథలెన్నో!...
సుగంధ పరిమళాలతో గుబాళింపులు
మకరందాన్ని దోచుకునే తుంటరి తుమ్మెదలు
సెలయేరులను  దాటుకుని మన్మథునుని సైతం
 మైమరిపింపజేసే  కోయిల భూపాల రాగ మధురిమలు
క్రొత్త పూల సువాసనలతో వీచే మత్తు గాలులు
 ఈ వసంత ఋతువులోనే కదా!
 ప్రకృతి ప్రసాదించే పరిమళపు వేప పువ్వు
మానవాళికి మరపురాని దివ్య ఔషధం!
కన్నె వధువు గా మారే కాలం!
పెళ్ళిళ్ళు జోరుగా జరిగే కాలం!
మల్లె పూలు మనసుని దోచుకునే మాసం
ఈ వసంతమాసం! .
ఓ... వసంతమా!
మా జీవితాలలో ఉండిపో నిండు వసంతంలా!...

......... ○ ..........

# భౌతిక శాస్త్రంలో మాటలు



వేమూరి వేంకటేశ్వరరావు

భౌతిక శాస్త్రంలో మనం నిత్య జీవితంలో వాడుకునే మామూలు మాటలని కొన్నింటిని ప్రత్యేకమైన అర్థాలతో వాడతారు.

1. పని (work)

ఉదాహరణకి work అనే మాటనే తీసుకుందాం. ఈ మాటని 'పని' అని తెలిగించవచ్చు. అంటే ఇంటిపని కావచ్చు, కూలిపని కావచ్చు, బట్ట నలగకుండా చేసే ఉద్యోగం కావచ్చు. కాని శాస్త్రంలో ఈ మాటకి, తత్సంబంధమైన ఫోర్స్ (force), ఎనర్జి (energy), పవర్ (power), మొదలైన ఇతర మాటలకి నిర్దిష్టమైన ప్రత్యేక అర్థాలు ఉన్నాయి.

ఒక వస్తువు మీద బలం (force) ప్రయోగించినప్పుడు పని (work) జరుగుతుంది. పట్టాల మీద ఉన్న ఒక రైలు పెట్టెకి తాడు కట్టి లాగేమనుకుందాం. అప్పుడు మనం ఉపయోగించిన బలం ఎంతో కొలిచి, పెట్టె ఎంత దూరం కదిలిందో కొలిచి, ఈ రెండు కొలతాంశాలని గుణిస్తే జరిగిన పని ఎంతో తెలుస్తుంది. ఈ పెట్టెని 'బ' అంత విలువ గల బలంతో లాగితే అది 'దూ' అనేంత దూరం కదిలిందని అనుకుందాం. ఇప్పుడు మనం చేసిన పరిశ్రమ వల్ల 'ప' అంత పని (work) జరిగిందని అంటాం. ఇదే విషయాన్ని ఒక గణిత సమీకరణం రూపంలో రాయవచ్చు:

జరిగిన పని = ప్రయోగించిన బలం x కదిలిన దూరం

లేదా, టూకీగా

పని = బలం x దూరం (Work= Force x Distance)

లేదా, ఇంకా టూకీగా

ప = బ x దూ (W = F x d)

బలాన్ని కొలవడానికి నూటన్ (Newton) అనే కొలతాంశం (measurement unit) వాడతారు. దూరాన్ని కొలవడానికి మీటరు (meter) అనే కొలతాంశాన్ని వాడతారు. కనుక జరిగిన పనిని సూచించడానికి నూటన్ మీటరు (Newton meter) అనే కొలతాంశాన్ని వాడతారు. మనం పెట్టె మీద ప్రయోగించిన బలం 50 నూటన్లు అయి, ఆ పెట్టె 5 మీటర్లు కదిలితే జరిగిన పని 50 నూటన్లు x 5 మీటర్లు = 250 నూటన్ మీటర్లు అవుతుంది. చూశారా! ఇక్కడ పని, బలం, దూరం అనే మాటలు ప్రత్యేకమైన అర్థాలు సంతరించుకున్నాయి. ఈ అర్థాలని పరిస్ఫుటం చెయ్యటానికి రెండు విషయాలు గమనిద్దాం. ఒకటి, రైలుపెట్టె పట్టాల మీద ఉంది కనుక అది ఒకే ఒక దిశలో కదలగలదు. ఏ దిశలో? పట్టాలు ఉన్న దిశలో. కనుక మనం ఇచ్చే 'లాగుడు' (pull) కూడ అదే దిశలో ఉండాలి. రెండు, ఈ సందర్భంలో జరిగిన పనిని కొలవడానికి ఒక కొలతాంశం (measuring unit) కావలసి ఉంటుంది. ఈ సందర్భంలో మనకి అనుకూలమైన కొలతాంశం పేరు నూటన్ మీటరు. బియ్యాన్ని 'కుంచం'తో కొలిచినట్లే పనిని 'నూటన్ మీటరు' తో కొలుస్తారు. (ఈ 'నూటన్ మీటరు' కి 'జూల్' (Joule) అనే పేరు కూడా ఉంది.) ఒక కిలోగ్రాము గరిమ ఉన్న వస్తువుని ఒక నూటన్ పరిమాణం ఉన్న బలాన్ని ఉపయోగించి ఒక మీటరు దూరం కదిపితే ఒక 'నూటన్ మీటరు,' లేదా ఒక జూలు, పని జరుగుతుంది.) కదలిక లేకపోతే పని జరగదు. పని జరగాలంటే బలం ఉపయోగించి కదలిక చూపించాలి.

ఇప్పుడు మనం పెట్టెకి కట్టిన తాడుని రైలు పట్టాలకి సమాంతరంగా కాకుండా కొంచెం ఏటవాలుగా, డిగ్రీలు ఉండేలా, పట్టుకుని ఇందాకటి బలం


(F) తోటే లాగేమనుకుందాం . అప్పుడు, నిజానికి రైలు పెట్టె మీద పడే బలం (F cos ) ప్రా-ప్తికే ఉంటుం ది కనుక ఇప్పుడు జరిగిన పని (బొమ్మ చూడండి): ప = బ x దూ x cos (W = F x d x cos )

2. ఫోర్స్ (force)

ఇప్పుడు ఫోర్స్ (force) అన్న మాట సంగతి చూద్దాం. ఫోర్స్ (force) అన్న మాటకి బలం అన్న మాటని సమానార్థకంగా వాడేము కనుక గురుత్వాకర్షక బలం అంటే gravitational force, విద్యుదయస్కాం త బలం అంటే electromagnetic force.

3. ఎనర్జీ (energy)

ఆధునిక భౌతిక శాస్త్రంలో ‘ఎనర్జీ’ (energy) అనే ఇంగ్లీషు మాటకి శక్తి అని తెలుగులో అర్థం చెప్పుకో వచ్చు. ‘ఎనర్జీ’ అన్న మాట ergos అనే గ్రీకు పదం నుం డి పుట్టిం ది. ‘ఎనర్జీ’ అన్న మాట 1807లో వాడుకలోకి వచ్చిం ది. అంతకు పూర్వం ఈ భావాన్ని vis viva అనేవారు. ‘ఎనర్జీ’ లేదా శక్తి అంటే పని చెయ్యగలిగే ఓపిక, సమర్ధత లేక స్థోమత; పని ఎక్కు వ సేపు చెయ్యాలంటే ఎక్కు వ ఓపిక ఉండాలి. శక్తి = పని x కాలం (Energy = Work x Time) శక్తిని కొలవడానికి కూడ జూల్ అనే కొలతాం శాన్నే వాడతారు. పని యొక్క కొలమానం వాట్ కనుకనున్ను, కాలం కొలమానం సెకండు కనుకనున్నా శక్తి కొలమానం వాట్-సెకండు




అవుతుం ది. పని గంట (hour) సేపు జరిగితే శక్తి వాట్-అవర్ అవుతుంది

4. పవర్ (power)

పవర్ (power) ని పాటవం అని పిలవచ్చు. పని ఎంత జోరుగా జరుగుతోం దో చెబుతుం ది ఇది. పాటవాన్ని కొలవడానికి వాట్ (Watt) అనే కొలతాం శం వాడతా రు. పూర్వం “అశ్వ పాటవం” (horse power) అనే కొలతాం - శం వాడేవారు. ఈ రోజుల్లో మనం తోలే కార్లు ఒక స్థిరమై న వేగంతో నడుస్తూ న్నప్పుడు సుమారు 20 అశ్వపాటవాలు ఉపయో-గిస్తాయి . ఎదట ఉన్న కారుని దాటుకుని ముం దుకి జోరుగా దూసుకు వెళ్లవలసి వచ్చిన-ప్పుడు కారు త్వరణాన్ని జోరుగా పెం చాలి కనుక ఆ సమయంలో 100 అశ్వపాటవాలు కావలసి ఉంటుం ది. పని తొం దరగా జర గాలంటే శక్తి తొం దరగా లభిం చా లి. ఒక మనిషి కాని , యంత్రం కాని ఒక సెకండులో ఎంత శక్తిని విడుదల చెయ్యగలదో దానిని బట్టి ఆ శాల్తీ ఆ పనిని ఎంత తొం దరగా చెయ్యగలదో తెలు-స్తుం ది. ఈ లక్షణాన్ని పాటవం (power) అందాం .

పాటవం = పనికా లం (Power = Work Time) విద్యుత్ దీపాల పాటవం ఇన్ని వాట్లు అని చెబుతాము కదా. అరవై వాట్లు పాటవం ఉన్న బుడ్డి 30 రోజులు వెలిగితే మనం ఎంత విద్యుత్తు ఖర్చు పెట్టినట్లు? 60 వాట్లు x 30 రోజులు x 24 గంటలు/రోజుకి = 43,200 వాట్-గంటలు = 43.2 కిలో వాట్ గంటలు (వీటినే మన దేశంలో యూనిట్లు అంటాం .)

5. సత్వం (strength)

భౌతిక శాస్త్రంలో బలం అంటే force అని నిర్ధారిం చేము కనుక strength కి మనం మరొక మాట వెతుక్కోవాలి. భౌతిక శాస్త్రంలో strength అంటే బల ప్రయోగం జరిగినప్పుడు ఉన్న ఆకారం చెదిరిపోకుండా నిలబెట్టుకో-గలిగే స్థోమత. బల ప్రయోగం అంటే గట్టిగా నొక్కి గుం డ-పిం -డి చెయ్యడం కావచ్చు లేదా సాగదియ్యడం కావచ్చు. ఈ భావానికి, ప్రస్తుతానికి, సత్వం , సత్తువ, త్రాణ, దిట్టతనం వంటి మాటలని వాడిచూద్దాం

# పిల్లల్లో పెడధోరణులు

గాదిరాజు పద్మజ



చిన్నపిల్లల్లో మితి మీరిన హిం-సాత్మక ధోరణి గురిం చి ప్రస్తుత పరిస్థితుల్లో విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. పిల్లల్లో విపరీ త ధోరణులు, మారిన ప్రవర్తనా తీరు గురిం చి సమాజంలో అధిక శాతం మంది ఆందోళన చెం దుతున్నారు. ఒకప్పుడు 'ఇతర దేశాల్లో పిల్లలు హింస, శృంగార కాంక్షలు ప్రదర్శిస్తా రు అడ్డు అదుపు లేని ధోరణి చూపు తారన్న' విమర్శలు మనం చేసే వాళ్ళం . ఇప్పుడు మితిమీరిన హింస, శృంగార సైట్లు చూసే వీక్షకుల్లో మన 'సంస్కృతిలో' ని పిల్లలు కూడా చేరడం మనకు తెలియని విషయం కాదు. ఈ మార్పులకి కారణాలేమిటి? పిల్లలని తప్పు పెట్టె ముం దు పెద్ద వాళ్ళుగా మనం ముం దు ఆత్మ విశ్లేషణ చేసుకోవలసిన అవసరం కనపడుతున్నది. తల్లి తండ్రులుగా మన తరంలో మనము ప్రత్యక్ష అనుభవం ద్వారా తెలుసుకున్న సహకార, సహానుభావ ధోరణులు మనము తరవాతి తరాలకి ఇస్తున్నమా? ఉదాహరణకి ఆటలే తీసుకోం డి. బైటికెళ్ తే కాలుష్యం అనో ప్రమా దం అనో, బయటికి తీసుకెళ్లి ఆడిం చడాన్నికి మనకు టైం సరి-పోకనో అవకాశాలు లేవనో పిల్లల కి ప్రత్యక్ష క్రీడా వాతావరణాన్ని ఇవ్వలేక పోతున్నాము. వాళ్ళు ఆడేవి అధిక శాతం వర్చ్యువల్ క్రీడలు.ఆటల వల్ల ఏర్పడే సాను కూల దైహిక, మానసిక, సామాజి క బలాలన్నిటినీ అలా దూరం చేస్తున్నాము. స్వయం స్పం దన లు, ఇతరులసాటి వారి స్పం దన ల పట్ల, గెలుపు, ఓటమి, సహ కారం, సమన్వాయం పట్ల వారికి అవగాహన ఏర్పడటానికి అవకా శం ఆటలు పరస్పర ప్రత్యక్ష స్నేహాలు ఇస్తాయి . చదువు మీద శ్రద్ధతో పాటు వ్యక్తిత్వ వికాసాని కి దోహద పడే సామాజిక అంశాల పట్ల కూడా మనము శ్రద్ధ పెట్టాలి

# వసంతమానీవెళ్ళకే....

నిశీధి ఒడిలో హిమ పరదాలు మాటున
శిశిరం చేసిన గాయాల సలుపుతో సేదతీరినా
అతిది పుత్రుని రాకతో తాళలేక తరువు విలపించెను
గలగలల సడిలేక మోడుబారిన దేహాన్ని గని తల్లడిల్లింది
తన హృదయాంతరాలలో చిరు ఆశల అలజడులెన్నో
వసంత వీచిక రావాలని మత్తకోకిలల గానకచేరీలకు
తన కొమ్మరెమ్మలను అలంకరించాలని కుతూహలం కాబోలు!
చైత్ర మాసపుగాలి ఇలా తాకిందోలేదో...
రాలేటి పూల సుగంధాలతో పుడమి తల్లి పులకించేలా
అమరత్వ రమణీయతతో ప్రకృతి కాంత పరవశించేలా
అకులురాల్చిన జ్ఞాపకం ఓ..అనుభూతిగా మిగల్చి
మోడువారిన తన తనువు అణువణువునా
కొంగ్రొత్త సోయగాలతో పచ్చని చివుళ్ళు తొడిగింది
సప్తవర్ణాల కుసుమ లతలతో కనువిందు చేసింది
ఎటుచూసినా సుమధుర పరిమళాలు
కొమ్మరెమ్మల్లో సొగసరి కోకిలల వసంత గానాలు
తనశృతిలో జతిగా పోటీపడే మరెన్నో అనుకరణలు
ఒక మనోజ్ఞ ఉషస్సులా ప్రభవించేను ఈ ఆమని
విరబూసిన పూలపిందెలతో నిండు ముత్తయిదువుగా
దర్శనమిచ్చేను పచ్చని తరువులు
వసంతమా ఇక మము వీడి నీవెళ్ళకే....

........ 0 ........

గుండాల మహాలక్ష్మి
ములపర్రు

# ఉగాదీ! నీకోసమే చూస్తున్నాం

***********

నింబ వృక్షాలు విరగబూసి నిగనిగలాడగ
పుల్లమామిళ్ళు పుష్కలంగా కాసాయి
కాపర్ వాటర్ బాటిల్ నీళ్ళు తాగినట్టు
కోయిలలు కమనీయంగా రాగాలు తీస్తున్నాయ్
నూతన వస్త్రాలతో చిన్నారులు చిరునవ్వులతో గంతులేస్తుంటే
పట్టుపరికిణి కట్టిన చిట్టితల్లి
ఉగాది లక్ష్మిలా పరుగులు తీస్తుంటే
పసుపు రాసిన గడపలు పరవశించి పోతుంటే
గుమ్మాలకు కట్టిన మామిడి తోరణాలు మైమరచిచూస్తున్నాయ్
ప్రముఖుల ప్రవచనాల ప్రభావంతో
దేవాలయాలలో భక్తి రసం పొంగి పొర్లుతుంటే
పండగ ఆనందం జనం ముఖాలలో ప్రతిబింబిస్తోంది
ఓ ప్రక్క పులిహోర పిండివంటల ఘుమఘుమలు నోరూరిస్తుంటే
యూట్యూబ్ లో చూసి ఈతరం అమ్మాయి చేసిన
ఉగాది పచ్చడిని కొందరు తిట్టుకుంటూ తింటుంటే
అమ్మమ్మలు నానమ్మలు చేసిన పచ్చడిని
పిల్లలు లొట్టలేస్తూ మరీ తింటున్నారు
ప్రతి ఇంట సందడి కోడళ్ళు అల్లుళ్ళ కోలాహలమే
సరదా నవ్వులతో సహపంక్తి భోజనాలే
దైనందిక జీవితంలో ఎవరు ఎక్కడున్నా
సరదాగా గడపడమే పండుగ పరమార్ధం
అదే మన పూర్వీకుల అంతరంగం

...... 0 .....

. హైమవతీసత్య
వేల్పూరు

## సంస్కృతాంగ్లాల మధ్య నలుగుతూన్న తెలుగు

ఆమధ్య - అనగా 2006 ప్రాంతాలలో - వార్తాపత్రికలలోను, అంతర్జాలం లోని చర్చా వేదికల పైన తెలుగు మనుగడకే ముప్పు వస్తోందన్న ఆరాటంతో చర్చలు జరిగేయి. మళ్లా ఇటీవల వార్తాపత్రికలలోను, ఫేస్ ^ బుక్ లోను, అంతర్జాలం లోని ఒక "గూగుల్ గుంపు" లోను మరొక రకం ఆరాటం వినబడుతోంది. తెలుగు దేశంలో బోధనామాధ్యమాన్ని పూర్తిగా ఇంగ్లీషు లోకే మార్చివేయాలని ప్రభుత్వం చేయబోతున్న నిర్ణయం పై జరుగుతూన్న స్పందన ఇది. వీరంతా తెలుగు భవిష్యత్తు ఒక ప్రశ్నార్థకంగా తయారవుతోందని ఆవేదన పడుతున్నారు.

ఇప్పుడంటే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోబోతోందని కంగారు పడుతున్నాం కానీ గత రెండు, మూడు దశబ్దాలలబట్టి తెలుగు దేశంలో పరిస్థితి చూద్దాం. తెలుగు దేశంలో ఉన్న తెలుగు వారిలోనే దరిదాపు 20 శాతం ప్రజలకి తెలుగు రాయటం, చదవటం రాదని ఒకరు ఉటంకించేరు. ఈ గణాంకంలో ఉన్న ఖచ్చితత్వం నాకు తెలియదు కాని, భారతదేశంలో నా బంధువర్గంలో ఉన్న పిల్లలలో 25 శాతం తెలుగు చదువలేరు, రాయలేరు; మాట్లాడతారు. ఏ భాషలోనైనా సరే ఈ గణాంకం 25 శాతం దాటిందంటే ఇక ఆ భాష క్రమాంతరంగా విలుప్తం అయిపోయే ప్రమాదం ఉందని ఐక్య రాజ్య సమితి చేసిన ఒక అధ్యయనాన్ని ఎత్తి చూపి, తెలుగు సుదూర భవిష్యత్తులో విలుప్తం అయిపోతుందేమోనని ఆరాట పడుతున్నారు, మరి కొందరు. "తెలుగు భాష చచ్చిపోతేనేం? ఈ తెలుగు సంస్కృతి అంతరించిపోతే వచ్చే నష్టం ఏమిటీ?" అని వాదించే వారూ కనబడుతున్నారు.

ఈ సందర్భంలో బోధన మాధ్యమాన్ని ఇంగ్లీషులోకి మార్చేస్తే తెలుగుకి తిలోదకాలేనా?

ఈ భయాభయాలలో నిజానిజాలు ఏమిటి? తెలుగు ఇలా దిగజారిపోవటానికి కారణాలు ఏమిటి? తెలుగు మనుగడకి ముప్పు రాకుండా ఆదుకోటానికి మార్గాలు ఏమిటి? ఈ విషయాలని ఇక్కడ ఒక నఖచిత్రంలా సమీక్షిస్తాను.

ఇక్కడ చెయ్యబోయే పరిశీలనకి కొంత చారిత్రక దృక్పథం ఉపయోగపడుతుంది. అంగ, వంగ, కళింగ, కాశ్మీర, కాంభోజ, కామరూప, సౌవీర, సౌరాష్ట్ర, మహారాష్ట్ర, మగధ,

మాళవ, బంగాళ, నేపాళ, కేరళ, చోళ, పాంచాల, సింహళ, తమిళ, నాట, లాట, ఆంధ్ర, గాంధార, విదర్భ, విదేహ, బాహ్లిక, కురు, కిరాత, బర్బర, కేకయ, కోసల, కుంతల, టెంకణ, కొంకణ, మత్స్య, మద్ర, ఘూర్జర, ఇత్యాది భిన్న దేశాలతో ఏర్పడ్డ ఈ భరత ఖండంలో ఆంధ్ర దేశం ఒక అంతర్గత దేశం. ఈ భిన్న దేశాలకి ప్రత్యేకమైన భాషలు ఉండేవి; అవే మన దేశ భాషలు. స్వతంత్రం వచ్చిన తర్వాత, ఆదరణ లేక, వాడుక లేక, మన కళ్ళ ఎదుట, మన దేశంలోనే చాలా భాషలు నశించిపోతున్నాయి. పోయినవి పోతే పోయేయి, కనీసం ప్రభుత్వం గుర్తించిన పదిహేనో, పదహారో ముఖ్య భాషలైనా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయా అంటే అదీ లేదు. పోనీ దేశ వ్యాప్తంగా హిందీ పుంజుకుని సార్వజనీనమైన ఆదరణ పొందిందా అంటే అదీ లేదు. ఎవ్వరూ ఎన్నడూ ఊహించని విధంగా, ఈ నాడు మనవాళ్ళు ఇంగ్లీషుని కోరి నేర్చుకుంటున్నారు. ఇంగ్లీషు భాషా జ్ఞానం రెండో పురుషార్థానికి రహదారి అయి కూర్చుంది. ఈ నేపథ్యంలో ఈ మిగిలిన పదహారు భాషలైనా ఎన్నాళ్ళుంటాయో అని కొందరు కంగారు పడుతున్నారంటే పడరూ మరి? ఈ సమస్య దేశవ్యాప్తంగా ఉన్నప్పటికీ, మనం తెలుగు వాళ్ళం కనుక ఈ దుర్గతి తెలుగుకే పట్టిందని మనం అనుకోవటంలో వింతేమీ లేదు.

భిన్న భాషలతో పాటు మన దేశంలో విభిన్న ఆచారాలూ, సంస్కృతులూ కనిపిస్తాయి. అందుకోసమే మన పూర్వులు మనం నివసించే భూభాగాన్ని భరత ఖండం అన్నారు. ఇది ఒక దేశం కాదు; ఇది ఒక ఖండం. ఇటువంటి భిన్న భావాలు ఉన్న ఈ భరత ఖండానికి ఏకత్వం సంపాదించి పెట్టినది వైదిక సంప్రదాయ బద్ధమైన ఆర్ష ధర్మం. మన నాలుగు వేదాలు, వాటి షడంగాలూ ఈ ధర్మానికి మూలాధారాలు. శుద్ధ భౌతికాలైన భిన్న భాషలకీ, ప్రకృతులకీ, వేష భాషలకీ ఈ వైదిక సంప్రదాయం ఒక ఆధ్యాత్మికమైన బంధనంగా నిలిచింది. పూలదండలో దారం దాగున్నట్లు అదృశ్యమైన ఈ బంధనం లేక పోతే అంగవంగకళింగాదులన్నీ వేటికవే ప్రత్యేకాలు అయి ఉండేవి.

ఈ వైదిక సంప్రదాయం, ఈ వైదిక ధర్మం, భిన్నత్వంలో ఏకత్వానికి పునాది అయింది. ఎలా అయిందీ? మన వేద వేదాంగాలన్నీ సంస్కృత భాషలో ఉన్నాయి. అవి మనం సంస్కృతంలోనే చదువుకుంటాం. తత్సాంప్రదాయాలని సంస్కృతంలోనే నిర్వర్తించుకుంటాం. మన దేశ భాషలు ఐహికాలకి మాత్రమే పరిమితాలు. ఆధ్యాత్మికాలు వచ్చేటప్పటికి మళ్ళా సంస్కృతాన్నే ఆశ్రయిస్తాం.

వీటి సారాంశాలని దేశ భాషలలోకి మనం ఎంత అనువదించుకున్నా, ధర్మాచరణ వేళకి మనకి మళ్ళా సంస్కృతమే కావాలి. ఇది ప్రాంతీయాలకి పరిమితం కాదు. దేశవ్యాప్తం. అంటే మనకి ఈ భరత ఖండంలో లౌకిక వ్యవహారాలకి దేశ భాషలూ, ఆధ్యాత్మిక పారమార్థికాలకి సంస్కృతం జాతీయ భాషగా చెలామణీ అయేయి, సహస్రాబ్దాల పాటు. ఈ విశాల భరత ఖండంలో భిన్న దేశాల వారికీ, భిన్న జాతుల వారికీ, భిన్న భాషల వారికీ, భిన్న సంప్రదాయాలవారికీ ఏకత కలిగించినది ఈ సంస్కృత భాషే.

వాల్మీకి రామాయణాన్నీ, కృష్ణద్వైపాయనుడు భారతాన్నీ రచించినది ఈ భాషలోనే. గౌతముడు, పతంజలి, జైమిని దర్శనాలు రచించిందీ ఈ భాషలోనే. కాళిదాసు, భవభూతి, బాణుడు రసస్రవంతులు ప్రవహింపచేసినది ఈ భాషలోనే. రాముడు అయోధ్యా వాసి. కృష్ణుడు ద్వారకా వాసి. ఆది శంకరుడు దాక్షిణాత్యుడు. వీరి మాతృభాషలు ఏమిటి? అయోధ్యలోను, ద్వారక లోనూ, కాలడి లోనూ అప్పటి జన భాషలా? కాదే! వీరంతా సంస్కృత భాషలోనే అవతరించారు, సృజనా వ్యాపారం కొనసాగించేరు. అయినా వీరందరినీ 'మన' వాళ్ళు గానే పరిగణించేము కదా!

ఆంధ్రం, కన్నడం, వంగం, మళయాళం, ఒడ్రం .. ఇవన్నీ కొమ్మలనుకుంటే సంస్కృతం కాండం వంటిది. అటువంటి కాండం పాశ్చాత్య ప్రపంచపు ఆంగ్ల ప్రభంజనంలో కూకటి వేళ్ళతో కదిలిపోయింది. ఈ ఆంగ్లం నిజానికి దేశభాషలని ఏమీ చెయ్యలేదు; సంస్కృతం పూర్వం ఏ స్థానంలో ఉండినదో ఆ స్థానాన్ని ఆంగ్లం ఆక్రమించుకుంది. సంస్కృతం ఆధ్యాత్మిక, పారమార్థిక, ధర్మాచరణ సందర్భాలలో జాతీయ భాషగా నిలిస్తే, ఆంగ్లం పై మూడింటిని స్పర్శించనైనా స్పర్శించకుండా, రాజకీయ, వర్తక, వాణిజ్య, ఉన్నత విద్యా వ్యవహార, లౌకిక నిత్యకృత్యాలలో వాడుక భాషగా నిలచింది. విభిన్న జాతులని ఒక తాటి మీద నిలపటానికి పూర్వం సంస్కృతం ఏ పాత్ర పోషించిందో అటువంటి పాత్రనే ఇంగ్లీషు పోషిస్తోంది, ఇప్పుడు.

ఆంగ్లం పరిధి, ప్రభావము సంస్కృతం కూడ కని, విని, ఎరగని మారు మూలల్లోకి కూడ ప్రసరించి మన ఆర్ష విద్యా సంప్రదాయానికి ఒక గొడ్డలి పెట్టు అయింది. పూర్వం దేశ భాషలలో ఎంత పాండిత్యం, ప్రావీణ్యం ఉన్నా ఉభయభాషాప్రవీణ అనిపించుకుంటే కాని దేశభాషలలోని పాండిత్యం పనికి వచ్చేది కాదు. ఈ రోజులలో తెలుగు పండితుడికి తెలుగులో పాండిత్యం లేకపోయినా ఆంగ్లంతో పరిచయం ఉండాలి; సంస్కృతం రాకపోయినా పరవా లేదు.

సంస్కృతంతో బంధం ఇలా తెగిపోయేసరికి సంస్కృతం అనే చెట్టును ఆసరాగా చేసుకుని లతావల్లికలా ఎదిగిన తెలుగు ఒక విధంగా అనాథ అయిపోయింది. ఆ స్థానంలో వచ్చి నిలచిన ఇంగ్లీషు ప్రభావం తెలుగుతో పాటు దేశభాషలన్నిటి మీదా విపరీతంగా పడ్డప్పటికీ, ఈ ఆంగ్లం ఒకదాది, ఒకపెంపుడు తల్లిగానే ఉండగలిగింది కానీ మన దేశభాషలకి కన్న తల్లి కాలేకపోయింది.

దేశ భాషలని సంస్కృతము, ఆంగ్లము కొంతవరకు సారూప్యంగానే ప్రభావితం చేసేయి కానీ ఈ సారూప్యం పరిపూర్ణమూ, సమగ్రమూ కాదు. అందువల్లనే సంస్కృత సమాస భూయిష్టమైన తెలుగు తెలుగులాగే చెలామణీ అయిపోతుంది కాని, ఇంగ్లీషు మాటలతో నిండిన, "మా హసుబెండు గారు ఇంగ్లీషులోనే కాని తెలుగులో థింకు చెయ్యలేరని నేను చెబితే మీరు బిలీవు చెయ్యగలరా?" అన్నటువంటి వాక్యం మన చెవులకి ఎబ్బెట్టుగా వినిపిస్తుంది. నా చిన్నతనంలో పాశ్చాత్య భాషలలోని మాటలని తెలుగు నుడికారానికీ, వ్యాకరణానికీ అనుకూలంగా మలుచుకుని అప్పుడు వాడుకునేవాళ్ళం. హలంతాలని అజంతాలుగా మార్చి వాడటం, తత్సమాలని తద్భవాలుగా మార్చటం, రెండు చిన్న ఉదాహరణలు మాత్రమే. ఇప్పుడు ఇంగ్లీషు మాటలని, పదబంధాలని, వాక్యాలని టోకుగా దిగుమతి చేసేసుకుని వాడేస్తున్నాం. దీనితో భాషకి కంచర రూపం వచ్చింది తప్ప భాష నూతన పదజాలాలతో పరిపుష్టం కాలేదు.

అయినప్పటికీ – ఒక నాడు మన ఏకత్వానికి సంస్కృతం ఎలా దోహదం చేసిందో ఇంగ్లీషు ఈ నాడు అదే పని చేస్తోంది. ఒక నాడు తెలుగు భాషని, పదజాలాన్ని, లిపిని, వ్యాకరణాన్నీ సంస్కృతం ఎలా ప్రభావితం చేసిందో ఈ నాడు ఇంగ్లీషు దరిదాపుగా అదే పని చేస్తోంది. ఒక నాడు తెలుగు రచయితలని సంస్కృతం ఎలా ప్రభావితం చేసిందో ఈ నాడు ఇంగ్లీషు అదే పని చేస్తోంది. ఒక నాడు సంస్కృతం చెయ్యనిది కూడ ఈనాడు ఇంగ్లీషు చెయ్య గలుగుతోంది; ఇంగ్లీషు వచ్చిన భారతీయుడు నేడు సునాయాసంగా ప్రపంచ పౌరుడుగా చెలామణీ అవుతున్నాడు. ప్రపంచాన్నే జయించగల సమర్థుడు అవుతున్నాడు. కనుక ఇంగ్లీషు యొక్క ప్రాముఖ్యతని విస్మరించటం తగని పని. పూర్వం సంస్కృతాన్ని అభిమానించి అందలం ఎక్కించినట్లే నేడు ఇంగ్లీషుని అభిమానించి నేర్చుకోక తప్పదు. కనీసం ఇరవై ఒకటవ శతాబ్దం అంతం అయేవరకు ఈ పరిస్థితి మారేటట్లు కనబడటం లేదు.

ఈ పరిస్థితులలో తెలుగు సంగతి ఏమిటి? తెలుగు విలుప్తం అయిపోకుండా మనం రెండు రకాల ప్రయత్నాలు చెయ్యవచ్చు. ఒకటి, తెలుగు భాష వాడుకని

తెలుగు దేశంలో పెంచటం. రెండు, తెలుగు భాష ఉనికిని విదేశాలలో పెంచటం.

ముందు రెండవ అంశాన్ని తీసుకుందాం. కాల ప్రవాహానికి ఎదురీదలేము కనుక "మనం మన తెలుగు భాషని పరిరక్షించుకొని ఉద్ధరించాలంటే ఈ ఇంగ్లీషు కి ఉన్న పరపతిని మనం మన అవసరాలకి వాడుకోక తప్పేటట్లు లేదు. ఎలా? తెలుగు గురించి ఇంగ్లీషులో రాయాలి. మంచి తెలుగు పుస్తకాలని ఇంగ్లీషులోకి అనువదించాలి. తెలుగు గొప్పదనాన్ని ఇంగ్లీషులో చాటి చెప్పాలి" అని చెప్పేవారు కొందరు ఉన్నారు. ఈ సలహాలో కూడ ఒక చిక్కు ఉంది. "తెలుగులో ఉన్న సాహిత్యం చాల మట్టుకు అనువాద సాహిత్యమే; మొదట్లో సంస్కృతం నుండి, ఇప్పట్లో ఇంగ్లీషు నుండి. మళ్ళా దీనిని ఇంగ్లీషులోకి తర్జుమా చెయ్యటమేమిటి?" అని అనే వారు ఉన్నారు. ఈ వాదనలో బొత్తిగా పస లేకపోలేదు కాని, తెలుగులో సృజన శూన్యం అనటం కూడ అన్యాయమే.

అయితే ఇప్పుడు మన కర్తవ్యం ఏమిటి? భాష ఒక నదీ ప్రవాహం లాంటిది. ఇతర భాషల నుండి మాటలు అరువు తెచ్చుకుని భాషని కల్తీ చెయ్యద్దంటే ఎవ్వరూ వినరు. అలా అనవలసిన అవసరం కూడ లేదు. కానీ ఈనాడు వాడుకలో ఉన్న భాష సులభంగా నేర్చుకోవటానికి మనం సదుపాయాలు కలుగజేయాలి. "తెలుగు కంటె హిందీ, తమిళం నేర్చుకోనటం తేలిక" అని ఎవ్వరైనా అంటే ఆవేశపడిపోకుండా పరిష్కార మార్గాలు ఆలోచించాలి. పూర్వం తెలుగు వ్యాకరణం సంస్కృతంలో రాసేవారు. ఇప్పుడు, అవసరమైతే ఇంగ్లీషులో కూడ రాసి ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలి. తెలుగు "సెకండ్ లేంగ్వేజ్" గా నేర్చుకునే అభిలాష ఉన్నవారి సదుపాయానికి కొత్త వ్యాకరణాలు, వాచకాలు తయారు చెయ్యాలి. ఇవన్నీ ప్రవాసాంధ్రులని, విదేశీయులని దృష్టిలో పెట్టుకుని చెప్పిన సలహాలు.

ఇప్పుడు మొదటి అంశాన్ని పరిశీలిద్దాం. పైన నుడివిన పనులు ఎన్ని చేసినా తెలుగుని తెలుగుదేశంలోనే మరచిపోతే అసలుకే మోసం. భాష వాడుతూన్నకొద్దీ వాడి పోకుండా వాడిగా ఉంటుంది. తెలుగు దేశంలో తెలుగు వాడకానికి, తెలుగుని ప్రోత్సహించటానికి కార్యక్రమాలు చేపట్టాలి. తెలుగు దేశంలో తెలుగు భాష విలుప్తం ఇప్పట్లో అయే ప్రమాదం లేదని నిర్లిప్తతతో ఊరుకోకుండా దీపం ఉన్నప్పుడే మనం ఇల్లు చక్కబెట్టుకోవాలి.

# పాట



మత్స్యరాజ విజయలక్ష్మి

మేరీ భీగీ భీగీ సీ పల్కోఁపే రహగయే జైసే మేరే సప్నే బిఖర్కే.... కిషోర్‌కుమార్‌గారి మధురస్వరంలో మైమరపించే గానం దూరంగా ఎక్కడి నుండో వినిపిస్తోంది. సాయంత్రం పూట ఇంటిముందు పూదోటలో కాఫీ తాగుతూ కూర్చున్న నాకు ఈ పాటతో మనసు యాభై సంవత్సరాల క్రిందకు జ్ఞాపకాల దొంతరలోకి జారిపోయింది. ఆనాటి కాల పరిస్థితులు, సంఘటనలన్నీ నా మస్తిష్కంలో కదలాడసాగాయి. పాటలు జీవితాలను శాసిస్తాయా, మారుస్తాయా అన్న ఊహ తళుక్కున మెరిసింది. డెబ్బయ్యవ దశకంలోకి జారుకున్నాను. కౌమారదశ నుండి యవ్వనంలోకి అడుగిడే రోజులు. అప్పుడే డిగ్రీలో జాయినయ్యాను. అమ్మాయిలకు వసతి గృహంలో ఉంటేనే క్షేమంగా ఉంటుందని అందులో చేర్పించారు. కళాశాల మరియు వసతిగృహం ఒకే ప్రాంగణంలో ఉండేవి. దూరదర్శనులు మరియు చరవాణులు లేని రోజులు. రోజంతా కాలేజీలో అలసిపోయి ఉన్న మాకు రాత్రి భోజనం తర్వాత కాస్త తీరిక దొరికేది. డాబామీద చాపలు పరచుకొని కూర్చొని సఖులంతా ఆ రోజు ముచ్చట్లన్నీ చెప్పుకునే వాళ్ళం. ఆ రోజుల్లో రేడియో ట్రాన్సిస్టరే మాకు మనోరంజనం. వారానికి ఒకరోజు అంటే బుధవారం రాత్రి వివిధ భారతివారి బినా కాగీత్ మాలా కోసం ఎదురుచూసేవాళ్ళం. ఆ అరగంట ప్రోగ్రామే మాకెంతో విలువయినది మరి. అప్పటి రోజుల్లో కిషోర్‌కుమార్‌గారి పాటలంటే అమ్మాయిలకు పిచ్చి. ఆ అరగంటకోసం మా ఆరాటాన్ని గుర్తు చేసికొంటే ఇప్పుడు నవ్వొస్తుంది. మరపురాని ఆ రోజులు, మధురిమలతో మనసంతా నిండిపోయింది.

ఇప్పుడు అసలు విషయానికి వద్దాం. మేముండే వసతిగృహం (హాస్టలు) నగరంలోని ప్రముఖమైన జనావాసాల మధ్య ఉండేది. దానికానుకొని విశాలమైన రోడ్డు ఉండేది. రాత్రి ఎనిమిది దాటితే నిర్మానుష్యంగా ఉండేది. ఆ సమయంలో గంభీరమైన గొంతుతో ఒక యువకుడు హిందీపాటలు పాడుకుంటూ వెళ్ళేవాడు. ఆ గాత్రానికి పుస్తకాలు పక్కకు పెట్టి అమ్మాయిలందరూ కిటికీల నుండి బయటకు చూసేవారు. చీకట్లో మనిషి లీలగా కనిపించేవాడు. పాటలు మాత్రం మధుర మనోహరంగా ఉండేవి. ఆ తర్వాత అర్థమయింది. ఆ అబ్బాయి ఇల్లు ఆ పరిసర ప్రాంతాలలోనే ఉంటుందని. ఇలా ఒక సంవత్సరం గడిచిపోయింది. మా రూము కూడా ఇంకో అంతస్తులోకి మారింది. ఇదే అన్నింటికన్నా పై అంతస్తు. గది ముందు విశాలమైన ఖాళీ స్థలం ఉండేది. చుట్టుప్రక్కల ఇళ్ళన్నీ బాగా కనిపించేవి. ఒక ఆదివారంనాడు నేను రూము బయటకు వచ్చి ఎండలో కుర్చీవేసికొని ఏదో చదువుదామని పుస్తకం తెరిచాను. ఎందుకో నా దృష్టి ఒక అందమైన అమ్మాయిపై పడిరది. ఆ అమ్మాయి బట్టలారేస్తూ చేత్తో చెమట తుడుచుకుంటున్నది. నాకెందుకో ఆ అమ్మాయి గురించి తెలుసుకోవాలనిపించింది. పక్కనే ఉన్న నా సీనియర్ విద్యార్థినిని అడిగాను. నీవె-

ప్పుడైనా ఈ అమ్మాయిని చూసావా అని. ఆమె చెప్పిన కథ విన్నాక నా బుర్ర గిర్రున తిరిగిపోయింది. ఆ అమ్మాయి ఎవరో కాదు మా వసతిగృహంలో రెండేళ్ల క్రితం ఉండి చదువుకున్న అమ్మాయే. ఇరవై సంవత్సరాల వయసు ఉంటుంది ఇప్పుడు. నేనిందాక చెప్పాను కదా ఆ పాటలు పాడే అబ్బాయిని నేనెప్పుడు చూడలేదని. ఆ అబ్బాయి ఈమె భర్త. ఆ పాటలు వినే ఆ అబ్బాయిని చూడకుండానే ప్రేమించింది. ఎంతో కష్టపడి అతనెవరు, ఎక్కడుంటాడు. ఏం చేస్తాడన్నది కనుక్కున్నది. ఆ పద్దెనిమిది సంవత్సరాల వయసులో ఆమెకు అతడు తప్ప ఇంకో లోకం లేదు. ఆమె తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు. చాలా పరపతి గల కుటుంబం. ఇంటి నిండా నౌకర్లు, చాకర్లు. చక్కని చదువుకోసం హైద్రాబాదుకు పంపించారు. ఇంట్లో వాళ్ళు తమ పెళ్ళికి ఒప్పుకుంటారా అని తను ఆలోచించలేదు. అతడు పనిచేసే ఆఫీసుకు వెళ్ళి అతన్ని పరిచయం చేసుకుంది. నా జీవితం నీతో పంచుకుంటావా అని అడిగింది. వాళ్ళది మన రాష్ట్రం కాదు, భాష కాదు. ఆఖరికి వీరి కుటుంబ నేపథ్యాలు కూడా కలవవు. కులాలు వేరు, సాంప్రదాయాలు వేరు. ఇవేమీ ఆమెకు అడ్డు కాలేదు. అతనిని ఒప్పించింది. కాబోయే అత్తమామల్ని ఒప్పించింది. తండ్రి కుటుంబంవారు అమ్మాయితో తెగతెంపులు చేసుకున్నారు. అత్తమామలు, స్నేహితుల సమక్షంలో గుళ్ళో పెళ్లి జరిగింది. అత్తమామలు పెళ్లికి ఒప్పుకున్నా కోడలు స్థానం దక్కించుకోలేక పోయింది. వంటింట్లోకి అనుమతించేవారు కాదు. అత్తగారు బయటనే భోజనం పెట్టేది. నేను నా కళ్ళారా చూసాను. నా రూము ఎదురుగానే వాళ్ళ యిల్లు కనపడేంత దూరంలో ఉండేది. ఆ అమ్మాయి డాబా మీదే ఎక్కువ సమయం గడిపేది. వీళ్ళ భవిష్యత్తు ఎలా ఉంటుందో అని నాకనిపించేది. ఇది జరిగి దాదాపు యాభై సంవత్సరాలవుతుంది. వాళ్ళిప్పుడు ఎక్కడ ఉన్నారు? ఏం చేస్తున్నారు? వాళ్ల తల్లిదండ్రులు ఆమెతో సత్సంబంధాలతో ఉన్నారా? అన్న ప్రశ్నలు బుర్రను తొలుస్తున్నాయి. "రాణీగారు ఏదో ఆలోచనలో పడిపోయినట్టున్నారు" అన్న మావారి మాటలతో ఈ లోకంలోకి వచ్చాను. ఈ యదార్థగాథను మీతో పంచుకుంటున్నాను. గానానికి, ప్రేమకు ఎంత శక్తి ఉందో ఇదో ఉదాహరణ.

-- మీ మత్స్యరాజ విజయలక్ష్మి

---

# చార్ ధామ్ యాత్ర

(24 వ పేజీ తరువాయి)

నుండి Rs. 4000 వరకు. ఇక్కడ శ్రీమతి తీగవరపు శాంతి గారు ( ఈ చైతన్యం పత్రిక ఎడిటర్) వారితో గొడవ చేసి, Press కి ఎక్కిస్తామని, మీ ప్రభుత్వ అధికారులు ఈ రేట్లు ఫిక్స్ చేసి ఇక్కడ ఎందుకు కూర్చున్నారు? అని గట్టిగా ప్రశ్నించేసరికి , వారు ఆ చోటు ఖాళీ చేసి వెళ్లా రు కానీ వాళ్ళు ఏమీ చేయలేదు. లోకల్ వారు చెప్పగా వచ్చారో ఏమో తెలియదు కానీ Asst Collector ర్యాంక్ R. D. O., పోలీసులు వచ్చారు. వారికి మన పత్రిక ఎడిటర్ అక్కడ జరిగిన విషయాలను వివరించగా, ఆ R.D.O నేను అంతా సెట్ చేస్తాను అని, చెప్పి , ఆ డోలీ వాళ్ళు, గుఱ్ఱా లవాళ్ళు, పోనీ వాళ్ళు వేరే చోటునుండి తీసుకు వెడుతుంటే, అక్కడకి వెళ్లి, వారినందరినీ రప్పించారు.

(ఇంకా ఉంది

# అందాలు చిందిస్తున్న అనంతగిరి కొండలు



ఆచార్య మత్స్యరాజ హరగోపాల్

నీలాకాశం దూదిలా తేలుతున్న తెల్లని మబ్బులు, నల్లని నునుపైన కొండలూ, బాటకు ఇరుపక్కలో ఎత్తయిన చెట్లు, దట్టమైన అరణ్యం, చల్లనిగాలి, చక్కని వాతావరణం` అనంతగిరి కొండల్లో ఏ మూల చూసినా అందం వెల్లివిరుస్తూ ఉంటుంది. హైదరాబాద్నగరానికి 85 కిలోమీటర్ల దూరంలో వికారాబాదు మార్గంగా తాండూరువెళ్ళే మార్గంలో ఉన్నాయి ఈ అనంతగిరి కొండలు.

భాగ్యనగరం పేరు చెప్పగానే జ్ఞాపకం వచ్చే మూసీనది అనంతగిరి కొండల్లోనే పుట్టింది. ఈ కొండల్లో ఒక గుహ ఉంది. దాన్ని మార్కండేయ గుహ అంటారు. పురాణాలు చిరంజీవిగా వర్ణిస్తున్న మార్కండేయ మహర్షి ఇక్కడ కొంతకాలం తపస్సు చేసుకొన్నాడనీ, అందువల్ల దానికి ఆ పేరు వచ్చిందనీ పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడ గల అనందపద్మనాభ స్వామి దేవాలయానికి దిగువ ఉన్న కోంటిని మార్కండేయ సరోవరం అని పిలుస్తారు. నవంబర్మాసంలో అయిదు రోజులపాటు దేవుని ఉత్సవాలు జరుగుతాయి. ఆలయాన్ని చేరడానికి అడవిలో కాలిబాటా, మెట్లూ ఉన్నాయి. ఆలయానికి ముందు ఉన్న గోపురం గోవాలోని దేవాలయ గోపురాల వలె ఉంది. అనంత పద్మనాభస్వామి పేరిట ఇక్కడి కొండలకు అనంతగిరి కొండలని ప్రచారం వచ్చి ఉండవచ్చు. ఈ ప్రాంతానికి మార్కండేయ క్షేత్రం అనే నామాంతరం ఉంది.

ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్న ఈ అనంతగిరి కొండలకూ, చిత్తూరు జిల్లాలో ఉన్న హార్స్లీ కొండలకూ, చాలా సామ్యం ఉంది. హార్స్లీ కొండలను పర్యటన కేంద్రంగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అనంతగిరి కొండలను కూడా గుర్తించి ఈ ప్రాంతీయులకు, ముఖ్యంగా హైదరాబాద్వారులకు అన్ని హంగులతో సదుపాయాలతో, ఒక కేంద్రాన్ని అక్కడ ఏర్పాటు చేయవచ్చునని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రకృతి ఆరాధకులూ, భావుకులూ ఇక్కడ మూడు నాలుగురోజులు ఉండాలని అనుకొన్నా అందుకు సరిపడ అవకాశాలు లేవు. అనంతగిరి కొండలలో దేవస్థానంవారి విశ్రాంతి గృహంతోపాటు ప్రభుత్వ పర్యాటక విభాగంవారి హరిత హోటల్మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం యాత్రికుల సంఖ్య దృష్ట్యా మరిన్ని అవకాశాలు కల్పించవలసిన అవసరం ఉంది.

కాశ్మీరు, ఉదకమండలం మొదలైన వేసవి విడుదులకు సరితూగే విధంగా అనంతగిరి కొండలలో ఏర్పాట్లు జరగవలసిన అవసరం ఉన్నది. హైదరాబాద్, మెదక్, మహబూబ్నగర్జిల్లాల ప్రజలకు అనంతగిరి కొండలు చాలా దగ్గరలో ఉన్నాయి. ఈ చుట్టుపక్కల ఉన్న ధారూరు, గొట్టుముక్కల, ఆలంపల్లి మొదలైన గ్రామాల్లో వసతి గృహాలు నిర్మించడానికీ, భోజన సదుపాయాలు కల్పించడానికీ అవకాశాలు ఉన్నాయి. అందువల్ల మధ్యతరగతి ప్రజలకూ, సామాన్యులకూ వేసవి విడిది సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు అవుతుంది.

ఇక్కడి దేవాలయాన్ని పునరుద్ధరించి, ఈ కొండలను వినోదయాత్రలకూ,ఆధ్యాత్మిక యాత్రలకూ కేంద్రంగా చేస్తే సౌందర్యారాధకులూ ఎక్కువ సంఖ్యలో వస్తారు. అదేవిధంగా ఇక్కడి అడవుల్లోను వన్యమృగ సంరక్షణ కేంద్రంలోను యాత్రికులకు సులువుగా ప్రవేశం పొందే ఏర్పాటు చేయడం కొండలపై అనువుగా ట్రెక్కింగ్చేయ డానికి ఏర్పాటు జరిగితే సందర్శకులకు ఎంతో ఉపయోగం ఉంటుంది. ఇందుకు పర్యాటక శాఖ వారు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. టూరిజం శాఖ అధికారులు అనంతగిరి కొండలను సందర్శించి దానిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలి, రోడ్లు నిర్మించి, రాజధాని నుంచీ, ఇతర ప్రాంతాల నుంచీ అధిక సంఖ్యలో బస్సర్వీసులు ప్రారంభిస్తే అందాలు చిందిస్తున్న ఈ అనంతగిరి కొండలు అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధ యాత్రా స్థలంగా రూపొందే అవకాశం ఉంది. అనంతగిరి కొండల సమీపంలోనే కోటిపల్లిలో ప్రసిద్ధమైన ప్రకృతి సంపద మధ్య జలాశయం ఉన్నది. ఇందులో టూరిస్టువారు బోటింగ్కు కల్పించవలసిన అవసరం ఉన్నది.

స్వయం భూః సాలగ్రామ రూపక పద్మనాభుడు, అనంతగిరి కొండలు

శ్లోకం: అనంతానంత దేవేశ అనంత ఫల దాయకా!
అనంత దుఃఖ నాశాయ అనంతాయ నమో నమ :

స్థల పురాణము

కొన్ని వేల సంవత్సరాలకు పూర్వము మృకండు తనయుడైన మార్కండేయుడు, శివ సాక్షాత్కారము తరువాత అమితమైన భక్తి ప్రపత్తులతో బ్రహ్మదేవుని ఆరాధించి, ఆ దేవుని ఆదేశానుసారము భూమండలములో, భరత ఖండములోని ఆదిశేషునకు పుచ్చ భాగమనబడు అనంతగిరి చాలా ప్రశాంతమైన స్థలంబు కావున నీవు అచ్చట నిర్విఘ్నముగా తపస్సు కొనసాగించుము అని విధాత నుడివిన పలుకులాలకించి ఈ అనంతగిరి కొండలయందు తపస్సు చేసుకోనసాగెను. అదే సమయములో ముచికుందను డనే రాజర్షి రాక్షసులతో అనేక సంవత్సరములు యుద్ధము చేసి వారిని ఓడిరచి స్వర్గలోకాధిపతి ఐన లి దేవేంద్రుని కొలచి, భూ లోకములో తన అలసటను తీర్చుకొనుటకు సుఖ నిద్రపోవుటకు ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన స్థలమును తెలుపుమని కోరెను. మరియు తన నిద్ర భంగము చేసినవారు తన తీక్షణమైన చూపులచేతనే భస్మమైపోవునట్లు వరంబు పొంది, దేవేంద్రుని చేత తెలుపబడిన ఈ అనంతగిరి క్షేత్రమునకు విచ్చేసి, అందలి ఒకానొక గుహలో నిద్రించెను. ద్వాపరయుగమున శ్రీ మహావిష్ణువు దేవకి వసుదేవుల గర్భమున శ్రీకృష్ణునిగా జన్మించి, తన సహోదరుడగు బలరామదేవునితో సహా పెరిగి పెద్దవాడై తనను శత్రువుగా భావిస్తూ వచ్చిన కంసుని వధించి, తన పట్టణమగు ద్వారక నగరమును ప్రజానురంజకముగా పాలించుచుండెను. అప్పుడే కాలయవనుడను రాక్షసుడు దండెత్తి వచ్చి ద్వారకనగరమును ముట్టడిరచి, యాదవ సైన్యమును నాశనము చేసెను. అప్పుడు వాని విజృంభణమును జూచి, శ్రీ కృష్ణ బలరామ దేవులు వానికి భయపడునట్టు నటించి, ముచుకుందుడు నిద్రించుచున్న అనంతగిరి యందలి కొండ గుహలోనికి తమ వెంటబడి వచ్చుచున్న

కాలయవనుడు చూచుచున్నట్లుగా తమ కృష్ణ వస్త్రములను ముచికుందునిపై కప్పగా అతడే శ్రీకృష్ణుడనుకొని (శ్రీ కృష్ణునిగా భావించి) కాలయవనుడు, ముచుకుందుని నిద్రా భంగము గావించెను. వెంటనే దేవేంద్రుని వర ప్రభావము వలన ముచుకుందుడు కాలయవనుని తన కోప దృష్టి చేత భస్మము గావించెను. అప్పుడు శ్రీకృష్ణ బలరామదేవులు ప్రత్యక్షముకాగా, సంతోషించి, వారి పాదాలు కడిగిన జలమే జీవనదియని పేరు వడసెను. కాలక్రమేణా ఆదియే మూసినదిగా ప్రఖ్యాతి చెందెను. కలియుగ ప్రారంభమున శ్రీ మహావిష్ణువు మార్కండేయ మహామునికి దర్శనమిచ్చి అతని తప: ఫలముగా సాలగ్రామ రూపములో అనంతపద్మనాభునిగా వెలసి అశేష భక్త జనులకు వరదుడై, కోరిన కోరికలను తీర్చుచున్నాడు. సంవత్సరమునకు రెండు మారులు 'ఒకటి ఆషాడ శుద్ధ ఏకాదశి మరియు కార్తిక శుద్ధ పౌర్ణమి.

ఉత్సవములు : కార్తిక శుద్ధ పౌర్ణమికి బ్రహ్మోత్సవాల రూపముగా స్వామి వారి ఉత్సవములు కన్నుల పండువుగా జరుగుచున్నవి. మన రాష్ట్రం నుండే కాక ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర మొదలైన ప్రదేశముల నుండి భక్తులు విచ్చేసి భవనాశిని అని పిలువబడే పుష్కరిణిలో స్నానమాచరించి అనంతపద్మనాభస్వామి వారిని సేవించుకొందురు.

ఆలయ చరిత్ర


అనంతగిరికి సమీపంలో కొండల దిగువ భాగాన బుగ్గ రామేశ్వర ఆలయం ఉన్నది. అతి పురాతనమైన ఈ దేవాలయం త్రేతాయుగంలో శ్రీరామ చంద్ర మూర్తి రావణ సంహారణ తర్వాత బ్రహ్మ హత్యా దోష పరిహారార్థము భారతదేశంలో అనేక చోట్ల శివలింగాలు స్థాపించడం జరిగింది. అందులో భాగంగా వికారాబాద్కు (గంగా వరం) 5 కి.మీ. దూరంలో ఉన్న ఈ దట్టమైన అనంతగిరి అరణ్యములో సాక్షాత్తు శ్రీరామ చంద్రమూర్తి తన బాణం భూమి నుండి గంగను వెలికి తీసి ఈ శివలింగాన్ని ప్రతిష్టించి ఆ గంగా జలం తో అభిషేకించి శివానుగ్రహము పొందడం జరిగింది. అందుకని భూమి నుండి గంగ బుడగ రూపంలో ఆవిర్భవించడం వలన "బుగ్గ" అని రాముడు స్థాపించండం వలన 'రామలింగేశ్వరుడని ఆనాటి నుండి భక్తులు ఈ దేవాలయమును " బుగ్గ రామలింగేశ్వర దేవాలయం గా పిలువడం జరుగుతుంది. ఈ దేవాలయ ప్రాంగణంలోనే సూర్యభగవానుని ఆలయం ఉన్నది.

ఈ దేవాలయాన్ని తెలంగాణావాసులే కాక ఇతర రాష్ట్రాలనుండి కూడా భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ పవిత్ర ఔషదమూలికలతో కూడిన కోనేరులో స్నానము ఆచరించిన సర్వ రోగములు నశించునని స్వామి వారిని దర్శించిన సకలైశ్వర్యంలు కలుగునని భక్తుల ప్రగాడ నమ్మకము

ఇక్కడ శ్రావణ మాసంలలో మరియు మహాశివరాత్రి సంధర్భంలో ప్రత్యేకమైన పూజా కార్యక్రమములు ఉంటాయి. భక్తులు అధికసంఖ్యలో విచ్చేసిస్వామి వారిని దర్శించుకుంటారు భాగ్యనగరంలో ప్రవహించే మూసినది (ముచుకుందా నది ) జన్మ స్థలము కూడా ఇక్కడే. ఈ ఆలయం అభివృద్ధి దశలో ఉంది. ఆలయంలో రాజగోపురం, అన్నదాన సత్రం, కళ్యాణమండపం, గోశాల ఏర్పాటుకై ప్రయత్నం జరుగుతున్నది.

సర్వేజనాః సుఖినోభవంతు.

ఆచార్య మత్స్యరాజ హర గోపాల్
hargopal48@gmail.com



**ఆధారాలు - అడ్డం**

1)గత నెల ఘనంగా జరుపుకున్న పండుగ

6)పేరు

9)బిల్వ దళం

12)విభజించు

13)బాటసారి

15)గొప్పవంశములో పుట్టినవాడు

17)నౌకలు ఆగే చోటు

18)కాగితానికి ఒకవయిపు,అట్నుంచి

19)ఈ కాయంత వెర్రి

20)సరస్వతి

21)కదలిక,అక్షరాలు తడబడ్డాయి

23)ఇరుకు,అక్షరాలు తడబడ్డాయి

24)రాత్రి

25)గడచిన సంవత్సరం,అట్నుంచి

26)లలాటము

28)స్వప్నములు,అట్నుంచి

29)అయిదు రెళ్ళు

30)త్రాగుడు,అక్షరాలు తడబడ్డాయి

32)రోగానికి ప్రతిక్రియ,అట్నుంచి

34)సమీపము

37)ఈ నెల మనం జరుపుకునే పండుగలు

38)వండని కూర

39)దిండు,అక్షరాలు తడబడ్డాయి

40)సర్పభూషితాంగ,..దర్ప భంగ,అక్షరాలు తడబడ్డాయి

41)ఉంగరము

43)విన్నపము

44)పగలు రాత్రి

48)తామర,అట్నుంచి

49)న్యాయాధికారి,అట్నుంచి

50)రెండు,అట్నుంచి

52)మేఘం

53)కొంచెం తిక్క ఉన్నా కూడా ఉండాల్సింది

56)బలం

57)ఆలోచన

59)వినేవి

62)మెదడు

63)చేపలు పట్టేవారు

*64)ఒక రంగు*

*66)కుండఇఅట్నుంచి*

*67)సర్వజనుల మంచికోసం*

69)ఇల్లు

70)చాలా ఎక్కువ పాపాలు చేసేవాడు

73)పర్యటించడం

74)ఆచార్యుడు

77)భుజము మీది వంపు

79)భూభాగము

80)హారతి

81)వధూవరులకు కట్టేది

83)మ్రోగేది

85)ఒక పెద్ద సరస్సు

86)రాముని పూర్వీకులలో ఒకరు

87)ఫలం

88)పొడుచు,అట్నుంచి

89)ధరణికి భారం కానిది

90)అర్ధ భాగం

91)అడ్డం 89 జవాబుకి భారం కానిది

**ఆధారాలు -నిలువు**

1)జగమే మరచి, హృదయ ...

2)నీటిలో వచ్చే కలుపు మొక్క

3)వినాయకుడు

4)బజారు

5).. వార నక్షత్రాలు

6)అప్పుడు

7)ఆవు

8)కిరీటము

9)కొండ

10)రాజు

11)నిర్మలమయినది,అట్నుంచి

14)వినాయకుడికి నైవేద్యం

16)నాలుగేళ్ళకి ఒకసారి వచ్చేది

17)ప్రాణాయామంలో ఒక భాగం

19)విశ్వనాధ వారి గొప్ప రచన

20)కులాన్ని విభజించేది

22)వనితలు

23)చెరుగుకునే సాధనం,అట్నుంచి

25)తాడుని చూసి పాము అనుకోవడం

27)ఒక రుచి,అట్నుంచి

31)కొండకు వెళ్ళినవాళ్ళు ఇక్కడకు కూడా పోతారు

33) ... పలుకులు

35)విధం

36)నిర్మలమయినది

37)సాయిబాబా చెప్పిన భక్తి

42)కొండ,అట్నుంచి

44)శతృవు

45)జైపూరులో ఉన్న గొప్ప కట్టడం

46)భుజానికి పై భాగం,అట్నుంచి

47)ఒక గొప్ప నాటకం

51)కీర్తి

54)పోక..,అట్నుంచి

55)సంవత్సరం

57)గ్రామం

58)ఎన్నో విధాల,అక్షరాలు తడబడ్డాయి

60)మంచి మాట,అట్నుంచి

61)మత్తు

62)ఒక గొప్ప సంస్కృత కావ్యం

63) వేట కుక్క

64)91 అడ్డం జవాబుకి భారం కానిది

65)ఏవిధంగా ఐతే

66)వీలు,అట్నుంచి

67)శక్తి లేనిది

68)జంతువు

70)త్రాగే చోటు

72)బంగారం తయారు చేసే విద్య

75) మోహినీ ....

76)బురద,అట్నుంచి

78)పదాలకు అర్ధం తెలిపేది

79)వెతుకు

81)అద్దె

82)బట్టలు నలిగితే వచ్చేది

84)నొక్కేది,అట్నుంచి

85)ప్రవహించి

# నాటు నాటు నాటు నాటు

పొలం గట్టు దుమ్ములోన
పోట్లగిత్త దూకినట్టు
పోలేరమ్మ జాతరలో

పోతరాజు ఊగినట్టు
కిర్రు సెప్పులేసుకొని
కర్రసాము సేసినట్టు
మర్రి సెట్టు నీడలోన
కుర్రగుంపు కూడినట్టు
ఎర్రజొన్న రొట్టెలోన
మిరప తొక్కు కలిపినట్టు
నా పాట సూడు

నా పాట సూడు
నా పాట సూడు
నాటు నాటు నాటు నాటు

నాటు నాటు వీర నాటు
నాటు నాటు నాటు

నాటు నాటు నాటు ఊర నాటు

నాటు నాటు నాటు

పచ్చి మిరప లాగ పిచ్చ నాటు
నాటు నాటు నాటు

విచ్చుకత్తిలాగా వెర్రి నాటు

గుండెలదిరిపోయేలా

దండనకర మోగినట్టు
సేవులు సిల్లు పడేలాగా
కీసుపిట్ట కూసినట్టు
ఏలు సిటీకేలేసేలా

యవ్వారం సాగినట్టు
కాలు సిందు తొక్కేలా
దుమ్మారం రేగినట్టు
ఒళ్ళు చెమట పట్టేలా

వీరంగం సేసినట్టు
నా పాట సూడు

నా పాట సూడు
నా పాట సూడు
నాటు నాటు నాటు

నాటు నాటు నాటు వీర నాటు
నాటు నాటు నాటు

నాటు నాటు నాటు ఊర నాటు

నాటు నాటు నాటు

పచ్చి గడ్డపార లాగ చెడ్డ నాటు
నాటు నాటు నాటు

ఉక్కపోత లాగా తిక్క నాటు

భూమి దద్దరయ్యేలా
వొంటిలోని రగతమంతా
రంకెలేసి ఎగిరేలా
ఎసెయ్ రో ఏక ఏకి
నాటు నాటు నాటు
అరె దుమ్ము దుమ్ము దులిపేలా
లోపలున్న పానమంతా
దుముకు దుముకులాడేలా

దూకేయ్ రో సరాసరి
నాటు నాటు నాటు

అంటూ చంద్రబోసు కలం నుండి జాలువారిన జానపద ఛాయల చలన చిత్రగీతంకీరవాణి సుమధుర లయాత్మక సంగీత దర్శకత్వంలో గాయకులు రాహుల్ సిపిల్ గంజ్మరియు కాలభైరవల గొంతులో గంతులేసింది. దర్శకుడు రాజమౌళి రూపొందించినభారీ చిత్రం ట్రిపుల్ ఆర్ బాక్సాఫీసును బద్దలు కొట్టేయడమే గాక ఇప్పుడు బెస్ట్ ఒరిజినల్

సాంగ్ (అత్యుత్తమ అచ్చుమైన పాట) విభాగంలో ఆస్కారం అవార్డును గెలుచుకోవడంతెలుగు సినిమా చరిత్రకా గాక యావద్భారత సినీ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టంగా-భావించవచ్చు. రౌద్రం రణం రుధిరం (Raudrsm Ranam



Rudhiram)ను సంక్షిప్తంగా RRR గా ఇద్దరు చరిత్ర సృష్టించిన తెలుగు విప్లవ వీరుల పాత్రలను (అల్లూరిసీతారామరాజు -రామ్ చరణ్ , కొమురం భీం-జూనియర్ ఎన్.టి. ఆర్, )ఆంగ్లేయులపరిపాలనా కాలపు నేపథ్యంలో కథాకల్పన చేసి భారీ వ్యయంతో నిర్మించటం, అది అనతికాలంలో ఊహకు మించిన వసూళ్లు సంపాదించి పెట్టటం అందరికీ తెలిసిన విషయమే. గతంలో బాహుబలి -1,బాహుబలి-2 లు భారీవ్యయంతో నిర్మించి చరిత్ర సృష్టించినవిషయం తక్కువదేమీ కాదు. అంతర్లీనంగా దేశభక్తిని మేలుకొలిపే చిత్రం పరాయిపాలనను మట్టిపెట్టడానికి కావలసిన రౌద్రాన్ని రెండు పాత్రల ద్వారా ప్రస్ఫుటంగా చూపి, సంకల్పం, ధైర్యం, సాహసం తో సంకల్పించడానికి వ్యూహ రచన చేసి శత్రు గుడారంలో పాగా వేసి. అదను రాగానే రణం చేసి రుధిరం ధారపోసిన వీరోచిత గాథ దర్శకుని తండ్రి విజయేంద్రప్రసాద్ కలం నిండి వెలువడింది. ఒళ్లు గగుర్పొడిచే వీరోచిత దృశ్యాలతో పాటు ఆంగ్లేయులపార్టీలో వారి నృత్యగానాలను తలదన్నే రీతిలో ఆడిపాడి ఓడించిన సందర్భం నాటునాటు పాట.

పాటలోని సాహిత్యాన్ని పరిశీలిస్తే నాటు అనే పదానికి తగిన విధంగా చరణాలు రాసారుచంద్రబోసు.

పొలంగట్టు దుమ్ములోన పోట్ల గిత్త దూకినట్టు అనటం అచ్చమైన పల్లెటూరి దృశ్యం అదీమాంతి రౌద్ర ప్రదర్శనకు సూచకంగా, అలాగే వీరావేశానికి ప్రక్కగా పోతురాజు పోలేరమ్మజాతరలో ఊగినట్లు అంటాడు.

అలాగే కిర్రుసెప్పులేసుకోని కర్రసాము చేసినట్టు/ మర్రి చెట్టు నీడకింద కుర్రకారు చేరినట్లుఅనే వాక్యాలు అచ్చమైన పల్లెజీవన సంస్కృతికి ప్రతీకలు. పాటంతా పల్లీయుల జీవనస్ఫోరకంగా నడుస్తూ ఆధునిక వాయిద్యాలకు దీటైన పల్లెదరువు మీద నడవటం పాటకుహైలైట్. పాట వింటే చాలు ఊపు వచ్చేవిధంగా సంగీత బాణీనా సమకూర్చిన కీరవాణి కిఅభినందనలు. రా ట రాణించాలంటే సంగీతానికి తగిన సాహిత్యం కావాలి.అంతేస్థాయిలో గళమాధుర్యము ఔచిత్యమూ సమకూడాలి. పాటకు తగిన కొరియోగ్రఫీ మరియుసందర్భ శుద్ధి కలిగిన చిత్రీకరణ ఇవన్నీ దర్శకుడు రాజమౌళి కనుసన్నల లో జరిగిన కమనీయ సృజనాత్మక కల్పనలు. ఒక అత్యుత్తమ అవార్డు పొందడం వెనుకఒక బృందం సమిష్టి కృషి ఉంటుంది. ఏది ఏమైనాసినిమా రంగానికి సంబంధించి కనేబంగారు కల ఆస్కార్ పురస్కారం. గతంలో భారత దేశం నుండి కొన్ని సినిమాలు బరిలోఉన్నా విజయం సాధించ లేకపోయాయి. ఆ బంగారు కల ‘ నాటు నాటు ‘ అనే ఒకతెలుగు సినిమా పాట సాకారం చేయడం తెలుగు వారికి గర్వకారణం. ఈ సందర్భంగాఆర్.ఆర్.ఆర్. చిత్రదర్శకులు రాజమౌళిని, సంగీత దర్శకులు కీరవాణిని, పాట రాసినచంద్రబోసును, పాడిన గాయకులు రాహుల్, కాలభైరవలను చైతన్యం సంకల్పబలంపత్రిక మాధ్యమంగా అభినందిస్తున్నాను.

- ‘లకుమ’

# దయామయుడు

ఆదూరి హైమవతి

దయామయుడు! నాకోసం ఈ పామునిక్కడికి పంపాడు, దీనితో ఈవేళ నా ఆకలి తీరుతుంది" అని మురుస్తూ ముందుకు సాగింది . అడవిలో ఏ జంతువూ దొరకని ఒక పులి, అప్పుడే అక్కడికి ఘోరమై న అకలికి తాళలేక అక్కడ వెళుతు- న్న ముంగిసను చూసి, "ఆహా! భగవతుడెంత దయామయుడు! నాకోసం ఈముంగిస ను ఇక్క- డికి పంపాడు. ఈపూటకు ఇదిచాలు నాఆకలితీరను" అని తలచి ఒక్క గెంతు గెంత బోయింది దూరంగా గు- ట్టమీద అర్ ధ రాత్రి నుంచీ వేట కోసం కాపువేసున్న ఒక వేటగాడు, "ఆహా! భగవంతుడెంత దయామయుడు, నిన్నటి నుండీ ఏవేటా దొరక్క పస్తు లుంటున్న నా కుటుంబా నికి ఈపులిని చూపాడు, దీని చర్మ అమ్ముకుంటా- ను ,ఎంతో సొమ్ము వస్తుంది , దీని మాంసాన్ని ఇంటిల్లిపాదీ హాయిగా రెండురో- జులు తినవచ్చు" అనుకుంటూ, గెంతను సిధ్ ధం గాఉన్న ఆ పులిపై తన పదునైన బాణం బాగా గురి పెట్టి ఆకర్ణాంతం లాగి వదిలాడు . అది పులిని తాకేంతలో పెద్ద గాలి వీచి రివ్వున వస్తు న్న బాణం గురి తప్పి పక్కనే ఉన్న మామిడి చెట్టు కు తగిలింది. రివ్వుమని వచ్చిన ఆశబ్దానికి పులి ఉలిక్కి పడి గాండ్రించి పక్కకు గెంతింది. పులి అరుపుకు ముందున్న అప్పుడే పుట్టిన ఒక పురుగు, కడుపు నిండా ఆహారం తిని కాస్తంత బలం చేకూరగానే బయటి ప్రపంచాన్ని చూడాలనే ఉత్సుకతతో ఇంట్లోం చీ అమ్మకు చెప్పకుండానే బయల్దేరింది . ఒక కప్ప మహా ఆకలితో ఉండి నీళ్ళలో ఏజీవీ కనిపించక 'ఉభయచరం' గనుక నేలమీదకి గెంతింది . దూరంగా వేగంగా వె- ళుతున్న ఈ పురుగు కనిపిం- చింది. దాని మనస్సు ఆనందంతో నిండి పోయింది. "ఆహా! ఈపురుగును తిని నా ఆకలి చల్లా ర్చుకుంటాను, దేవుడు దయా- మయుడు నాకోసమే ఈపురుగును ఇక్కడికి పంపాడు" అని మురిసి- పోతూ ముందుకు గెంత సాగింది . అంతలో అక్కడి పుట్టలోం చీ ఒకపాము బయటి కొచ్చింది . అదీ ఆకలికి అల్లా డి పోతూ ఎదురుగా గెంతు తున్న కప్పను చూసి సంతోషంతో "భగవంతుడు దయామయుడు, నాకోసం ఈకప్పను ఇక్కడికి పంపాడు, దీన్ని మింగి ఈపూటకు నా ఆకలి తీర్చు- కుంటాను" అని భావించి, వేగంగా ముందుకు సాగింది. పొదల్లోం చీ అప్పుడే నిద్రలేచి వచ్చిన ముంగిస ఆకలితో ఉపాహా- రంకోసం వెతుక్కుంటూ ఎదురుగా వెళుతున్న పామును చూసి మహదానందంగా "భగవంతుడెంత ముంగిస భయంతో అరుస్తూ పొద ల్లోకి దూకింది. దాని అరుపు కు పాము భయంతో పక్కనే ఉన్న కలుగులోకి దూరింది . పాము బుసకొడుతూ కలుగులో- కివెళ్ళడం గమనించిన కప్ప ప్రాణం దక్కినందుకు సంతోషి స్తూ నీటి గుంటలో దూకింది . వెనుక నుంచీ కప్ప భయంతోకూ- డిన 'బెక బెక' శబ్దం విన్న ఆ చిన్న పురుగు కూడా ప్రాణ భయంతో దూరంగా ఎగిరిపోయింది . బాణం తగిలిన మామిడి చెట్టు కొమ్మ విరిగి పండ్లన్నీ నేల రాలగా, వేటగాడు దొరికిందేచాలని ' సంతో షించి ఆ పండ్లన్నీ మూటకట్టు కుని వెళ్ళిపో- యాడు. నిజంగానే భగవంతుడు ఎంత దయామయుడో చూశారా బాలలూ! కనీసం తన నామాన్ని పలక్కపోయినా తనను స్మరించగానే అందరికీ ఆపదలూ తప్పి ప్రాణాలు నిలిచాయి. దయామయుడై న భగవంతుడు 'అక్రూరు' డంతటి వాడినే స్మరించి నందుకు కాచి 'మోక్ష ప్రాప్' తి కలిగించాడుకదా! ఎవరైనా 'భగవాన్' అని స్మరిస్తే చాలు కాపాడే వ్రత నియమం కలవాడు భగవంతుడు. కనుక బాలలూ! నిరంతరం 'భగవంతుని' నామాన్ని స్మరించడం మరువకండి. ********


BYJU'S
INDIA
KULDEEP
23
BYJU'S
INDIA


RNI No. TELTEL/2011/39497 MARCH 2023 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st March Date of Posting:8th March




Published, Edited and Printed by T Shanti at Flat No. 45058, Janapriya Utopia, Hyderguda, Attapur, Hyderabad-500048. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001.